మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
ఆదివారం
05-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 277
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి. అష్టమి తె.12.59 వరకు, నక్షత్రం: పుష్యమి, ఉ:10.29 వరకు, వర్జ్యం: ఉ.12.49-02.37 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.08-04.53 వరకు, రాహుకాలం: సా.04.14-05.39 వరకు

80 కోట్ల మంది పేదలకు ప్రయోజనం

దేశంలో మరో ఐదేళ్ల పాటు ఉచిత రేషన్..

ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు

ప్రధాని నరేంద్ర మోడీ

రాయ్‌పూర్, నవంబర్ 4 : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన ప్రకటన చేశారు. ఉచిత రేషన్ పథకాన్ని ..మిగతా 2లో

కలిసి పోరాడేందుకు సిద్ధం

ప్రధాని అభ్యర్థిని ప్రకటిస్తే ఐక్యత దెబ్బ తింటుంది

కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

న్యూఢిల్లీ, నవంబర్ 4 : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీకి పోటీగా ప్రతిపక్ష కూటమి 'ఇండియా' తరపున ప్రధాని అభ్యర్థిని ప్రకటించడానికి కాంగ్రెస్ వ్యతిరేకమని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అలా ప్రకటిస్తే కూటమి ఐక్యత దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ మీడియాకు శనివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖర్గే మాట్లాడుతూ.. ముందుగా ఎన్నికలకు వెళ్లడం మంచిదని, ఆ తర్వాత పార్టీలు సమావేశమై అభ్యర్థి ఎవరనేది ..మిగతా 2లో

కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్

లక్షల కోట్లు అప్పు చేసి నిర్మించారు

కాళేశ్వరం ప్రాజెక్టుకు అంధకార భవిష్యత్తుగా మారింది

బ్యారేజీ నాణ్యత, నిర్మాణ లోపాల వల్లే దెబ్బతింది

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

మేడిగడ్డ డ్యామ్‌ను పరిశీలించిన కిషన్‌రెడ్డి, ఈటల, లక్మణ్

వివరాలు.. 2లో

విజయం సాధిస్తాం

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

సెంటిమెంట్ దేవాలయంలో పూజలు చేసిన కేసీఆర్, హరీష్

నామినేషన్ పత్రాల సమర్పణ, వేద పండితుల ఆశీర్వచనం

కోనాయిపల్లి వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకాలు

భారీగా వచ్చిన గులాబీ దళం

సిద్దిపేట, నవంబర్ 04, (మనం ప్రతినిధి): కేసీఆర్ ఇష్టదైవం కోనాయిపల్లి వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహించి నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచారు. అనాదిగా వస్తున్న సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు కోనాయిపల్లి వెంకటేశ్వరుడి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు ..మిగతా 2లో

సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఖరారు..

పక్షం రోజుల్లో 54 నియోజకవర్గాల్లో ప్రచారం

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీ అభ్యర్థులకు ..మిగతా 2లో

కేసీఆర్, ఓవైసీలు పిరికిపందల్లా తోక ముడిచారు

బీజేపీకి భయపడే ఎంఐఎం తొమ్మిది సీట్లకే పరిమితమైంది

బీఆర్ఎస్ ను గెలిపించేందుకు మజ్లిస్ తంటాలు

పాతబస్తీలో సభ పెడితే నా భార్యను చంపుతానని బెదిరించినా భయపడలే..

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

జూబ్లీనగర్‌లో పెద్ద ఎత్తున బీజేపీలో చేరిన నాయకులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 4 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిరికిపందల్లా తోకముడిచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. బీజేపీని నేరుగా ఢీకొనలేక ఆ ఇద్దరు నేతలు పరస్పర ఒప్పందంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. తెలంగాణ అంతటా ఎంఐఎం పార్టీ అభ్యర్థులను ప్రకటించి సత్తా చాటుతామని ప్రగల్భాలు పలికిన ఒవైసీ ..మిగతా 2లో

రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు

రూ.450 కోట్ల నగదు, బంగారం, వెండి స్వాధీనం

ఓటర్లలో విశ్వాసం నింపేందుకు పలుచోట్ల ఫ్లాగ్ మార్చ్

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 4 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సంఘం ప్రత్యేక బృందాలు ఇప్పటివరకు దాదాపు రూ.450 కోట్ల నగదు, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్ రాజ్ తెలిపారు. అన్ని జిల్లాల్లో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల వాహనాల తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అదనపు కేంద్ర బలగాలు పలు జిల్లాలకు చేరుకుని ఓటర్లలో విశ్వాసం నింపేందుకు ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించాయి. రైతుబంధు పంపిణీపై ఎలాంటి ప్రతిపాదన రాలేదని ఆయన విలేకరులతో అన్నారు. అదేవిధంగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన నోటీసుపై ప్రగతి భవన్ నుండి సమాధానం ..మిగతా 2లో

మంచిమాట

కోపం హద్దులు దాటుతున్నప్పుడు మాటలతో సమాధానాన్ని ఎప్పుడూ చెప్పకండి. మీ మౌనానికి మించిన సమాధానం మరొకటి లేదు.

శుభోదయం

గూడెం గులాబీమయం

సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం

వేలాదిగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు

వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ శ్రేణులు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి): కొత్తగూడెంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం ముస్తాబయింది. సీఎం సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. కెసిఆర్ ప్రసంగించే సభ స్థలితోపాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కెసిఆర్ రాకను పురస్కరించుకొని గులాబీ మయంగా మార్చారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కెసిఆర్ కు స్వాగతం పలికే భారీ కటౌట్లతోపాటు ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు, తోరణాలతో నిండిపోయింది. నియోజకవర్గ మొత్తం అడుగడుగునా గులాబీ మాయమైంది. సభకు సుమారు 80వేల మందిని ..మిగతా 2లో

సైకో గాళ్లకు, పిచ్చోళ్లకు ఆసుపత్రి కట్టిస్తా

కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం నాశనం

నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మీడియా సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

వివరాలు.. 7లో

ఐదేళ్ల భవిష్యత్తుకి 23 రోజులు కష్టపడండి

వివరాలు.. 7లో

ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రాలు

కోరుట్ల గడ్డమీద కాషాయ జెండా ఎగరేస్తా

నాది లోకల్ : ఎంపి ధర్మపురి అరవింద్

కోరుట్ల, నవంబర్ 4 (మనం న్యూస్): కోరుట్ల గడ్డమీద కాషాయ జెండా ఎగరవేస్తానని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు. శనివారం కోరుట్ల పట్టణంలోని చిన్న తోటవాడ ప్రాంతంలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాది లోకల్ నేను కోరుట్ల వాసిని మా అమ్మ గ్రామం కోరుట్ల పట్టణం అని పేర్కొన్నారు. ఎవరో కోంతమంది పని కట్టుకొని నాది నాన్ లోకల్ అని వాదించే వారికి కనీస అంకిత జ్ఞానం లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోడి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు కోరుట్ల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలు తనను ..మిగతా 2లో

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు

హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు, నవంబర్ 4 (మనంన్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్ నగర్, మేళ్ళచెర్వుత మండలాల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి శనివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి ..మిగతా 2లో

ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో కేసీఆర్ దోపిడీకి తెర

తప్పు సరిదిద్దుకోవడం మానేసి..

కేటీఆర్.. నన్ను, రాహుల్‌ను తిడుతాడేంటి..!

మేడిగడ్డ అవకతవకల బాధ్యులందరపై కేసులు పెట్టాలి

టీపీసీసీ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 4 (మనం న్యూస్): తప్పు సరిదిద్దుకోవడం మానేసి.. రాహుల్ గాంధీని నన్ను కేటీఆర్ తిడుతున్నాడు టీపీసీసీ నేత రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రిటైర్ అయిన అధికారి మురళీధర్ రావు కు బాధ్యతలు ఇచ్చి తప్పు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడిగడ్డ మళ్ళీ కూలగొట్టి కొత్తది కట్టాలి అంటున్నారు నిపుణులు అని తెలిపారు. కూలిన దాన్ని ఎల్ అండ్ టి కడుతుంది ..మిగతా 2లో

అవినీతి పరుడు కేసీఆర్

అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకుంటే..

2

పట్టుమని పది రోజులు కాకముందే కుంగిపోయింది

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

లక్ష్మీపురం, మేడిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కలిసి పోరాడేందుకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించుకోవచ్చన్నారు. దీనివల్ల ఎన్నికలను ఐకమత్యంతో ఎదుర్కోవచ్చని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల్లో పడి ఇండియా కూటమిని కాంగ్రెస్ పట్టించుకోవట్లేదంటూ బీహార్ సీఎం నితీశ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, అసెంబ్లీ ఎన్నికలు పార్టీకి కీలకమైన వని వివరించడానికి నితీశ్ కుమార్తోపాటు కూటమి భాగస్వాములం దరితోనూ మాట్లాడుతున్నామని తెలిపారు. బీజేపీతో పోరాడాలంటే ప్రతిపక్షాలన్నీ ఒక జట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)తో పొత్తుకు తమ పార్టీ రాష్ట్ర యూని ట్లు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పిన ఆయన.. కేరళలో కాంగ్రెస్, వామపక్షాలు బద్ధ ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో మాత్రం కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాయని, ఆప్‌ను సైతం అలానే పరిగణించవచ్చని ఆయన తెలిపారు.

80 కోట్ల మంది పేదలకు ప్రయోజనం

(మొదటిపేజీ తరువాయి)

మరో ఐదేళ్లపాటు పొడిగిస్తున్నట్లు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో ప్రధా ని మోడీ ప్రకటించారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందించే పథకాన్ని వచ్చే ఐదేళ్లపాటు బీజేపీ ప్రభుత్వం పొడి గించాలని నిర్ణయించుకున్నట్లు మోడీ తెలిపారు. మోసం తప్ప పేద లకు కాంగ్రెస్ ఎప్పుడూ ఏమీ ఇవ్వలేదని మోడీ అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదలను గౌరవించ లేదన్నారు. పేదల బాధలు వారికి ఎప్పుడూ అర్థం కావన్నాడు. అందుకే కాంగ్రెస్.. అధికారంలో ఉన్నం త కాలం పేదల హక్కులను దోచుకుని తిని నాయకులంతా తమ ఖజానాను నింపుకున్నారంటూ మండి పడ్డారు. 2014లో ప్రభుత్వం వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నా రు. పేదరికాన్ని నిర్మూలించగలమని విశ్వాసం కలిగించామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో 13.5 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని మోడీ అన్నారు. పేదరికం నుంచి బయటప డిన వారే నేడు మోదీకి కోట్లాది దీవెనలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవాడు తన పేదరికాన్ని అంతమొందించే అతిపెద్ద సైనికుడి గా మారి మోడీకి తోడుగా ఉండేలా కొత్త విధానాలను రూపొందిం చామన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎంతో ఓర్పు, నిజాయితీతో పని చే సింది. మోడీకి ప్రజా సేవకుడు.. మీ అందరికీ సోదరుడు.. అతనో పేదవాడని అభివర్ణించుకున్నాడు. దేశంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా పేదలకు ఉచిత రేషన్ అందేలా బీజేపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిం దని ప్రధాని అన్నారు. అందుకే వన్ నేషన్-వన్ రేషన్ కార్డ్ సౌక ర్యం కల్పించామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం మహాదే వ్ పేరును కూడా వదిలిపెట్టలేదని ప్రధాని అన్నారు. కేవలం 2 రోజుల క్రితం రాయ్‌పూర్‌లో భారీ చర్య తీసుకోబడింది, భారీగా డ బ్బు కుప్ప దొరికింది. ఛత్తీస్‌గఢ్‌లోని పేదలు, యువతను దోచుకుని కూడబెట్టిన ఈ డబ్బు స్పెక్యులేటర్లు, జూదరులకు చెందినదని ప్రజ లు చెబుతున్నారు. ఈ డబ్బుల తంతు ఛత్తీస్‌గఢ్‌కు వెళుతున్నట్లు మీడియాలో వస్తోంది. దుబాయ్లో కూర్చున్న ఈ స్కామ్ నిందితుల తో ఛత్తీస్గఢ్ ప్రజలకు ఎలాంటి సంబంధాలున్నాయో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చెప్పాలని ప్రశ్నించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం దేశంలోని 80 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ను అందజేస్తుంది. డిసెంబర్ 2022లో ఈ పథకం ఒక సంవత్స రం పాటు పొడిగించబడింది. ఈ పథకం వల్ల కేంద్ర ప్రభుత్వంపై ఏటా రూ.2 లక్షల కోట్ల అదనపు భారం పడుతోంది. పేదలు రేషన్ కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. గత ఏడాది కేబినెట్ సమావేశం తర్వాత కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్ జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం, ప్రభుత్వం బియ్యం, గోధుమలు, ముతక ధాన్యాలను వరుసగా కిలో కు రూ. 3,2,1 చొప్పున అందజేస్తుందని చెప్పారు. డిసెంబర్ 2023 వరకు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతకుముందు సెప్టెంబర్ 2022లో ప్రభుత్వం ఈ పథకం గడువును మూడు నెలల పాటు డిసెంబర్ 31 వరకు పొడి గించింది. కోవిడ్ సమయంలో పేద ప్రజలకు ఉపశమనం కలిగిం చేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 28 నెలల్లో ప్రభుత్వం పేదల కు ఉచిత రేషన్ కోసం రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు.

కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన మార్చి 2020లో అమలు చేయబడింది. దేశంలోని 80 కోట్ల మంది ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. దీని కింద బీపీఎల్ కార్డులున్న కుటుంబాలకు ప్రతినెలా ఒక్కొక్కరికి 4 కిలోల గోధుమలు, కిలో బియ్యం ఉచితంగా అందజేస్తారు. ఈ పథకం గత కొన్ని నెలలుగా విస్తరిస్తోంది.

ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో కేసీఆర్ దోపిడీకి తెర

(మొదటిపేజీ తరువాయి)

అంటున్నారు. ఇంకో ఆరునెలలు అయితే కంపనీ గడువు కూడా ముగుస్తుందని రేవంత్ స్పష్టం చేశారు. ఆరు నెలల తరవత ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు? అని ప్రశ్నించారు. కేంద్ర బృందం ఇచ్చి న నివేదిక పై సీబీఐ విచారణకి కేంద్రం ఎందుకు ఆదేశించడం లేదన్నారు. అవకతవకలుపై బాధ్యులందరిపై కేసులు పెట్టాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి ప్రాటెస్ట్ మని ఇస్తున్నదని ఆరోపించారు. అందుకే దీనిపై విచారణ చేయడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరే .. సాగు నీటి శాఖ ఉందన్నారు. మరి ఎందుకు నోరు మెదపడం లేదు ? అని ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు కేసీఆర్ ఆలోచిస్తున్నాడు? అని ప్రశ్నించారు. నీ తప్పిదం లేకుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అన్నారు. సీతారామలో 500 కోట్లకు అంచనా పెంచి కేసీఆర్ బంధువు ప్రతిమ వాళ్లకు ఇచ్చార న్నారు. అగ్రిమెంట్ సమయంలో తక్కువ ధరకు ఇచ్చి.. రేవైజ్ లో ధర పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో కేసీఆర్ దోపిడీకి తెర లేపారన్నారు. మెడిగడ్డ ప్లానింగ్ వేరు.. డిజైన్ అనుకున్నది ఒకటి చేసింది ఒకటి అని మండిపడ్డారు. నేనే ఆలోచన చేసి.. మెదడు, రక్తం ధారపోసి కట్టిన అన్నారు కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ కుంగి పోగానే.. సాంకేతిక నిపుణుల మీద తోసి పనిలో పడ్డారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంచనాలు 38, 500 కోట్ల ను లక్ష 51 వేళా కోట్లకు పెంచిందన్నారు. పెంచుకున్న బడ్జెట్ లో అయినా నాణ్యతతో ఉంటే.. బాగుండేదని వ్యంగాస్త్రం వేశారు. కాళేశ్వరంలో కూడా 80 వేల కోట్లు అగ్రిమెంట్ లో పెట్టి లక్ష 50 వేళా కోట్లకు పెంచారని తెలిపారు. ఆర్థిక ఉగ్రవాది కేసీఆర్ అని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం ఆర్థిక ఉగ్రవాద కు టుంబం అంటూ నిప్పులు చెరిగారు. ఈ టెర్రరిస్టులను వెంటనే శిక్షిం చాలి కేంద్రం అని డిమాండ్ చేశారు. కేంద్రం బీఆర్ఎస్ కి సహకరిం చడంతోనే ప్రాజెక్టుల అవినీతి మయం అయ్యిందన్నారు. మెడిగడ్డ ఇష్యుని డైవర్ట్ చేసే పనిలో బీఆర్ఎస్ ఉందన్నారు. కేంద్రం.. ఇతర రాష్ట్రాల్లో ఉండే అధికారులతో విచారణ జరగాలని తెలిపారు. సిట్టింగ్ జడ్జి అధ్యక్షతన విచారణ జరగాలన్నారు. 2014 నుండి మంత్రులు గా ఉన్న హరీష్.. కేసీఆర్‌లను అధికారం నుండి తప్పించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

విజయం సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. 1985 నుండి తనకు అచ్చొచ్చిన కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రతీ పనిని నిర్వహిస్తున్న కేసీఆర్ బాటలోనే మంత్రి హరీష్‌రావు సైతం అతి ముఖ్య కార్యక్రమాలను, ముఖ్యంగా ఎన్నికల సమయంలో నామినేషన్ పత్రాలకు పూజలు ఇక్కడి నుండే నిర్వహించడం కొనసాగుతూ వస్తుంది. ఇదే క్రమంలో ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు గాను శనివారం 11:30 గంటల సమయంలో వేంకటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశ్యామల యాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన కేసీఆర్ మరుసటి రోజైన శనివారంనాడు నేరుగా కోనాయిపల్లి వెంకటేశ్వరుని సన్నిధికి చేరుకొని మంత్రి హరీష్‌రావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 9వ తేదీన కేసీఆర్ మొదటగా గజ్వేల్, తదుపరి కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనుండగా మంత్రి హరీష్‌రావు 9వ తేదీన సిద్దిపేటలో నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.

భారీ బందోబస్తు

కోనాయిపల్లి వెంకటేశ్వరుని ఆశీస్సుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోకి ఎవరూ రాకుండా ఉండేందుకు చుట్టూ బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. కోనాయిపల్లి గ్రామస్తులు, సిద్దిపేట నుండి వచ్చిన ముఖ్యులను మాత్రమే చుట్టూ బారికేడ్ల వెనుక వైపుకు అనుమతించారు.

కేసీఆర్ అభివాదం

నామినేషన్ పత్రాల ప్రత్యేక పూజల కోసం వెంకటేశ్వర సన్నిధికి చేరుకున్న కేసీఆర్‌కు నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. కేసీఆర్ తన కాన్వాయ్ నుండి దిగి దిగగానే హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ నినదించగా వారికి అభివాదం చేస్తూ కేసీఆర్ ముందుకు కదిలారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజల కోసం రంగధాంపల్లి మీదుగా కోనాయిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు పట్టణ 3వ వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. లాంగ్ లీవ్ కేసీఆర్.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ... ముద్రించిన బ్యానర్లను చేత పట్టి గులాబీ పూలతో ఘన స్వాగతం పలికారు.

1985 నుంచీ సంప్రదాయంగా..

కేసీఆర్ 1985 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే సమయంలో కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశా రు. ఆ ఎన్నికల్లో గెలవడంతో కోనాయిపల్లి ఆల యం ఆయనకు సెంటిమెంట్గా మారింది. 1989, 1994, 1999, 2004, 2009, 2014, 2018.. ఇలా ప్రతి ఎన్నికలో ఆయన ఈ ఆలయంలో పూజలు చేశాకే నామినేషన్ వేస్తూ వచ్చారు. మంత్రి టి.హరీశ్‌రావు నామినేషన్కు ముందు కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశాకే నామినేషన్ వేస్తున్నారు.

సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ ఖరారు..

(మొదటిపేజీ తరువాయి)

మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై.. అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తాజాగా మరో పక్షం రోజులకు సంబంధించిన ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 13 నుంచి 28 వరకు 54 సభల్లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు.

సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ నెల 9 నుంచి 12 వరకు పలు నియోజకవర్గాల్లో జరిగే సభలకు హాజరవనున్నారు. ఈ నెల 9న సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లను దాఖలు చేయనున్నారు.

25వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ మొత్తానికి కలిసి ఒకేచోట భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. 13న ఉమ్మడి ఖమ్మంలోని దమ్మపేట, బూర్గంపాడు, నర్సంపేట్లో, 14న పాలకుర్తి, హాలియా, ఇబ్రహింపట్నం, 15న బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి, మెదక్, 16న ఆదిలాబాద్, బోథ్, నర్సాపూర్, నిజామాబాద్ రూరల్, 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల, 18న చేర్యాల, 19న అలంపూర్, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, 20న మానకొండూర్, స్టేషన్ ఘన్పూర్, నకిరేకల్, నల్లగొండ, 21న మధిర, వైరా, డోర్నకల్, సూర్యాపేట, 22న తాండూరు, కొండంగల్, మహబూబ్నగర్, పరిగి, 23న మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్ చెరు, 24న మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి, 25న గ్రేటర్ హైదరాబాద్లో భారీ సభ నిర్వహించనున్నారు. సీఎం కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్ 28న సభతో ఎన్నికల ప్రచారాన్ని ముగించనున్నారు.

కేసీఆర్, ఓవైసీలు పిరికిపందల్లా తోకముడిచారు

(మొదటిపేజీ తరువాయి)

మాట తప్పి పిరికిపందలా పారిపోయారని విమర్శించారు. కేసీఆర్ మామను మళ్లీ సీఎం చేసేందుకు యూ టర్న్ తీసుకుని పాతబస్తీలోని తొమ్మిది స్థానాలకే పరిమితమైన పిరికిపంద ఒవైసీ అని ఎద్దేవా చేశా రు. ఎన్నికల్లో ఓట్లు, సీట్ల కోసం వావివరసలను మార్చేసి కేసీఆర్‌ను మామ అంటూ సంబోధిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బండి సంజయ్ ఈరోజు జూబ్లి నగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కరీంనగర్ రూరల్ మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన రేగుల రమేశ్, పూజల రాజేశం, ఆకుల శ్రీనివాస్ సహా పలువురు బీజేపీలో చేరారు. వారికి సంజయ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడు తూ.. కరీంనగర్‌లో బీజేపీ గెలవడం తథ్యమని ముఖ్యమంత్రి కేసీఆరే చెబుతున్నారు, అందుకే బీఆర్ఎస్ అభ్యర్థికి చాలారోజుల పాటు బి.ఫాం కూడా ఇవ్వలే దన్నారు. ఇది తెలిసే ఓట్ల కోసం, అసెంబ్లీ సీటు కోసం ఎంఐఎం టోపీ పెట్టుకుని దారుస్సలాం పోయి ఒవైసీకి మోకరి ల్లిన చరిత్ర బీఆర్ఎస్ అభ్యర్థిదని విమర్శించారు. కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగ ర్‌లో 30 సీట్లు ఎంఐఎంకు కేటాయించి గెలిపించడంతోపాటు మేయర్ పదవిని కూడా ఆ పార్టీకే కేటాయించేందుకు అంతర్గతంగా ఒప్పందం కుదుర్చుకున్నారని సంజయ్ ఆరోపించారు. అందులో భాగంగానే గు లాబీ జెండాను పక్కనపెట్టి పచ్చ జెండా పట్టుకుని పచ్చటోపీ పెట్టుకు ని మసీదులకు పోయి నమాజ్ చేస్తున్నారన్నారు. ఓట్ల కోసం దేనికైనా దిగజారే వ్యక్తిత్వం గంగుల కమలాకర్‌దని ఆరోపించారు. తాను ఏనా డూ ఓట్ల కోసం దిగజారలేదని, నేను కూడా ఆయన మాదిరిగా పచ్చ టోపీ పెట్టు కుని, పచ్చ జెండాను పట్టుకుని మసీదులకు వెళ్లి ఉంటే 2014, 2018 ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయ్యేవాడినన్నారు. కానీ ఆ పనిచేయలేదని, ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు చేయలేనని, హిందూ ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్నానని, తాను గెలిస్తే హిందు త్వ సిద్ధాంతంతో గెలిచిన ఎమ్మెల్యే అని గర్వంగా చెప్పుకుంటానని స్పష్టం చేశారు. తెలంగాణలో 12 శాతమున్న ముస్లిం లను ఓటు బ్యాంకుగా మార్చి పాతబస్తీలో ఎంఐఎం సీట్లను గెలుచు కుంటుంటే... 80 శాతమున్న హిందూ ఓటర్లను ఏకం చేసి ప్రభుత్వా న్ని ఎందుకు ఏర్పాటు చేయకూడదని సంజయ్ ప్రశ్నించారు. అందు కోసమే తాను పనిచేస్తున్నానన్నారు. పాతబస్తీలో సభ పెడితే తన భార్యను చంపేస్తా మని, పిల్లలను కిడ్నాప్ చేస్తామని తనను గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ చేసి హెచ్చరించారని, అయినా తాను భయపడలేదని, పాతబస్తీలో వేలాది మంది సభ పెట్టి గర్వంగా కాషా య జెండా సత్తా చాటానని సంజయ్ వ్యాఖ్యానించారు. పాతబస్తీలో భాగ్యలక్ష్మీ ఆలయం ఎక్కడుందనిఒకనాడు హేళన చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలను అదే భాగ్యలక్ష్మీ ఆలయం వద్దకు రప్పించి పూజలు చేసేలా చేసిన ఘనత బీజేపీదేనన్నారు.

అవినీతి పరుడు కేసీఆర్

ముదిగొండ, నవంబర్ 4 (మనం న్యూస్): దేశంలో పెద్ద అవినీతి పరుడుగా సీఎం కేసీఆర్ ఎదిగాడని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమా ర్క పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మాణం ఆశాస్త్రీయంగా జరుగుతుందని అసెంబ్లీలో ఆనాడే చెప్పానన్నారు. అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకుంటే పట్టుమని పది రోజులు కాకముందే కుంగిపోయిందని విమర్శించారు. శనివారం ఆయన ముదిగొండ మం డలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీపు రం, మేడేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ పటిష్టంగా ఉందన్నారు. ఎన్నో వర దలకు తట్టుకుందని, కాళేశ్వరం ఎలాంటి వరదలూరాకుండానే కుంగ డం బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, దొల్లతనాన్ని బయటపెట్టిందని వి మర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరిట లక్ష కోట్ల రూపాయ లను గోదావరిలో పోసి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచి వదిలించుకోవడమే ఇప్పుడు మనం చేయాల్సిన పని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించి ప్రజల ప్రభుత్వం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేసిన పాదయాత్రలో ప్రతి ఒక్కరూ ఇదే కోరుకున్నారని తెలిపారు. కల్లు తాగిన కోతుల్లాగా లాగా రాష్ట్రం మీద పడిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఈ ఎన్నికల్లో ఓట్లు పొందడానికి ప్రజలను మభ్యపెట్టడానికి గోబల్స్ ప్రచారం చేస్తున్నార ని, వారి మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో దొరల ప్రభుత్వాన్ని ఇక రానివ్వబోమని, ప్రజల ప్రభుత్వం తీసుకొస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిన ప్రతి పైసానూ రికవరీ చేస్తామన్నారు. అద్భుతాలు సృష్టించాం. ప్రజలకు అన్ని చేశా మని బిఆర్ఎస్ పాలకుల మాటలు వింటుంటే నవ్వాలో? ఏమనలో అర్థం కావడం లేదన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పా లకులు రాష్ట్ర సంపద దోచుకుని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశా రన్నారు. రాష్ట్ర సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ పాలకులు కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లు ఏం చేసిందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కండ్లు, చెవు లు, మెదడు ఉంటే బిఆర్ఎస్ పాలకులకు కాంగ్రెస్ ఏం చేసిందో కని పిస్తుందన్నారు. ముదిగొండలో పంటలు పండడానికి పారుతున్న ప్రతి నీటి బొట్టు కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఫలితమేనన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పంటలు పండి ఐదు వేళ్ళతో అన్నం తింటున్న వాళ్లు కాంగ్రెస్ ఏం చేసింది అనడం దౌర్భాగ్యమన్నారు. రోడ్లు, బడులు క ట్టించింది, ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించింది కాం గ్రెస్ పార్టీ అన్నారు. పేదలు మూడు పూటలు తినాలని రేషన్ దుకాణా ల ద్వారా 9 నిత్యావసర సరుకులు ఇచ్చిందన్నారు. వృద్ధులకు వికలాం గులకు పింఛన్ ఇచ్చింది, వందరోజుల ఉపాధి హామీ పని కల్పించిం ది, పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించడానికి రాజీవ్ ఆరో గ్యశ్రీ కార్డు ఇచ్చింది, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవ డానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం తీసుకొచ్చింది, మహిళా సమభా వన సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కండ్లు ఉన్న మీకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇవన్నీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అమ్మహస్తం పథకాన్ని అటుకెక్కించి రేషన్ దుకాణా లను బియ్యం దుకాణాలుగా మార్చిన బిఆర్ఎస్ తమది సంక్షేమ ప్ర భుత్వం అంటే ఎట్లా? నమ్మాలన్నారు. ఆడపిల్లలు చదువుకోవడానికి, పెళ్లి చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల పదహారు వేలు ఇచ్చే పథకాన్ని చంపేసి సీఎం కేసీఆర్ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాన్ని తెచ్చి లక్ష రూపాయలు ఇవ్వడం ఇదెక్కడి న్యాయమన్నారు. రెండు లక్షల పథకాన్ని లక్ష కుదిరించడమేనా బంగారు తెలంగాణ పాలన? అని ప్రశ్నించారు. పింఛన్లు ఆలుమగలకు కాకుండా మొగుడికి ఇస్తే పెళ్ళానికి, పెళ్ళానికి ఇస్తే మొగుడికి కోత పెట్టడం ఇదేమి పాలన నన్నారు. ధనిక రాష్ట్రంలో ప్రజల ఆదాయం పెరగాలి కానీ, ప్రజలకు ఇచ్చే దాంట్లో కోతలు కోసి అభివృద్ధి, సంక్షేమం చేశామని గొప్పలు చెప్పుకుంటే ఎట్లా? అని ప్రశ్నించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో చే సిన ఐదు లక్షల కోట్ల అప్పు, 18లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఏమైం దన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ బిఆర్ఎస్ పాలకుల అవినీతి వల్ల ఇప్పుడు పనికిరాకుండా పోయింద న్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్న 6 గ్యారంటీ కార్డులు చాలా విలువైంది భద్రపరచుకోవాలని కోరారు. కుల మత రాజకీయాలకతీతంగా అందరికీ ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు.

కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్

హైదరాబాద్, నవంబర్ 4 (మనం న్యూస్): కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు లక్షల కోట్లు అప్పు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అంధకార భవిష్యత్తుగా మారిందని వ్యాఖ్యానించారు. శనివారం కూలిన మేడిగడ్డ డ్యామ్‌ను బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఎంపీ లక్ష్మణ్ పరిశీలించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ నాణ్యత, నిర్మాణ లోపాల వల్లే దెబ్బతిందన్నారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న కేంద్ర జలవిద్యుత్ నిపుణులకు లేఖ రాశామన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు వచ్చి చాలా తీవ్రమైన అంశాలను అందులో చేర్చారనిత తెలిపారు. అన్నారం బ్యారేజీ కింద ఉన్న పైర్ల నీరు నాణ్యత లోపించి వధాగా పోతోందన్నారు. ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ నీరు కూడా నిల్వ లేదన్నారు. వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజలు, ఇంజినీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నా.. ప్రాజెక్టు నిర్మాణం శాస్త్రీయంగా లేదన్నారు. సీఎం కేసీఆర్ ఇంజనీర్ అవతారమెత్తి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు వరంగా మారిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సీబీఐ విచారణకు అంగీకరించాలి. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గోదావరి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు 20 అంశాలపై డేటా అడగగా, రాష్ట్ర ప్రభుత్వం 11 అంశాలపై మాత్రమే నివేదిక ఇచ్చిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ కోరాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేదనడం కేంద్ర ప్రభుత్వం చీఫ్ ట్రిక్ అని అన్నారు. అదంతా కుట్ర మాత్రమే.. గతంలో బాగుంది అని ఇప్పుడు ఇలా చెప్పితే ఎలా? అని ప్రశ్నించారు.

గూడెం గులాబీమయం

(మొదటిపేజీ తరువాయి)

తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని గ్రామా లతో పాటు మున్సిపాలిటీలలోని వార్డులలో పార్టీ నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభా స్థలికి తరలించేందు కు సర్వసన్నద్ధమయ్యారు. ఈ భారీ బహిరంగ సభకు డప్పు వాయి ద్యాలు, నృత్యాలు, ద్విచక్ర వాహనలు, ఆటో,కార్

అందరి చూపు... ఏనుగువైపే

- అయేమయంలో గులాబీ శ్రేణులు
- అసంతృప్తిలో అధికార పార్టీ కౌన్సిలర్లు

పెద్దపల్లి, నవంబర్ 04, (మనంప్రతినిధి) : అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పరిణామాలు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో రోజు రోజుకు వేగంగా మారిపోతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నియంత వైఖరితో గుర్తింపు లేకపోవడంతో చాలా రోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ జెడ్పిటిసీ బండారి రాంమూర్తి కారు దిగి ఏనుగు ఎక్కాడు. అధికార పార్టీకి దూరం అయ్యేందుకు ఇంకా చాలా మంది కౌన్సిలర్లు ఊగిసలాటలో పడి అసంతృప్తిలో ఉన్నారు. నవంబర్ 7న సీఎం సభ అనంతరం 20 మంది కౌన్సిలర్లు కారు దిగి ఏనుగు ఎక్కేందుకు సిద్దంగా ఉన్నారని సమాచారం. ఎస్సీ,ఎస్టీ,

బీసీ, మైనార్టీలు అందరూ బీఎస్పీవైపే మొగ్గు చూపుతున్నారు. ఇదే కనుక జరిగితే కారు మాత్రం పూర్తిగా కాళీ అవుతుందని గులాబీ శ్రేణులు అయేమయంలో ఉన్నారు. కారు ఖాళీ అయితే మా పరిస్థితి ఏమిటని పార్టీ శ్రేణులు ఆలోచనలో పడినట్లు చర్చ జోరుగానే సాగుతోంది. మరి కొన్నిరోజులలో అసెంబ్లీ ఎన్నికలలో హాట్రిక్ కొట్టాలని అధికార బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణుల నుంచి ఆశించినంత మేర స్పందన రావడంలేదు. అధికార పార్టీ ఎమ్మెల్యే నియంత పోకడతో భంగపడిన వారంతా ఇప్పటికే పలువురు కీలక నేతలతో మంతనాలు జరుపుకుంటున్నారు. పార్టీ శ్రేణుల మద్యనే సయోధ్య కుదురడం లేదని చెప్పవచ్చు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఓదెల మండలం, కాల్వశ్రీరాం పూర్ మండలం, పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాలలో దళితబందు కోసం దళితులు, ప్రజలు అడ్డం తిరుగుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ఎదురుగాలి తప్పడం లేదు. ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆందోళన మొదలైంది. స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్‌లపై చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆ ఆశలు అడిఆశలుగానే మారనున్నాయి.

తెలంగాణ ఉద్యమకారులు దూరం..

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యకారులు కారు దిగి వేరే వివిధ పార్టీలలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేక పోవడంతో, గుర్తింపు ఇచ్చే పార్టీలో చేరుతామని ఉద్యమకారులు అప్పటికే ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్‌కు ఉద్యమకారులు కూడా దూరం అయ్యారనే చెప్పవచ్చు.

రాక్షస పాలన అంతమొందించేందుకు కలిసి పోరాడుదాం

- రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్
- కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

గోదావరిఖని, నవంబర్ 04. (మనం న్యూస్): రాష్ట్రంలో, రామగుండంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ రాక్షస పాలనను అంతమొందించేందుకు అందరూ కలిసి పోరాడుదాం అని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. శనివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్, ప్రభాకర్, క్రిష్ణస్వామి, కుమార్, ఖాదీర్, టిబిజికెఎస్ యునియాన్ నాయకుడు రాజేశంలు మక్కాన్ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, కలిసి పోరాటం చేద్దామని పూర్వా వైభవం తీసుకొచ్చి దోపిడీని అరిగడదామని అన్నారు. స్థానిక శాసన సభ్యుని పనులు ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులొ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అలగే దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేశ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సి, బిసి, ఎస్టి, మైనారిటీలకు పూర్తిగా అ న్యాయం జరిగిందని, వారి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీలో చేరామని, రామగుండంలో రాజ్ ఠాకూర్‌ని అత్య ధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత పెల్లి ఎల్లయ్య, మహాకాళి స్వామి, చుక్కల శ్రీనివాస్, కాలువ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

జ్యోతి నగర్, నవంబర్ 04, (మనం న్యూస్) : సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. రామగుండం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, పోస్టల్ బ్యాలెట్, ఇ.టి.పి.బి.ఎస్.లను, ప్రీ సర్టిఫికేషన్ డెస్క్, నామినేషన్ ఫారం మంజూరు డెస్క్, ఎన్కోర్ ఆన్లైన్ ఎంట్రీపై పలు సూచనలు చేశారు, అదేవిధంగా అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వద్ద అభ్యర్థుల వ్యయ వివరాలు నమోదు పై పలు సూచనలు చే శారు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు అనుమతించ రాదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ నామినేషన్ స్వీకరణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ సెంటర్ వద్ద ఎన్నికల నియమాలు పాటించాలి

- ఏసిపి సదయ్య

బెల్లంపల్లి, నవంబర్ 04, (మనం న్యూస్): సార్వత్రిక ఎన్నికల నామినేషన్ సెంటర్ (రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం)ను బెల్లంపల్లి డివిజన్ ఏసిపి పి. సదయ్య సందర్శించి పోలీస్ బందోబస్తును పరిశీలించారు. బందోబస్త్ నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. నామినేషన్ వేసే నాయకులు ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు లోబడి ఉండాలని, అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. 100 మీటర్ల లోపలికి ఎటువంటి ర్యాలీలకు గాని వాహనాలకు గాని అనుమతి లేదని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించి ఎన్నికలు సజావుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సదయ్య, వన్ టౌన్ సీఐ బన్సిలాల్ పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాల వారు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 04, (మనం న్యూస్): మండల కేంద్రంలో ఇటీవల ఇద్దరు మృతిచెందగా వారి కుటుంబాలను సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బుర్క లింగం ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న కృష్ణారెడ్డి లింగం భార్య రేవతి కొడుకు రాజును శనివారం పరామర్శించారు. అనంతరం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇక మండలకేంద్రానికే చెందిన జంగం లక్ష్మి నరసవ్వ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని కృష్ణారెడ్డి పరామర్శించారు. నర్సవ్వ కుమారుడు దేవేందర్‌కు రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బురుక ధర్మేందర్ గుంటుక రామరాజం, గడ్డం జితేందర్, కొర్రి ప్రమోద్, రేసు జగన్, బుర్క ఎల్లం, కొత్త శ్రీనివాస్, కొంపల్లి రమేష్, ఈసరి కిరణ్, గడ్డం వెంకటేష్, ఈసరి నరేందర్, గుంటుక రవి, బుర్క సతీష్, క్యారం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ను మరోసారి గెలిపించాలి
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. శనివారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి కొనరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఇంటింట తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పథకాలతో పాటు గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో చల్మెడ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో మండలాలలోని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందని దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు. ఈ కాంగ్రెస్, బిజెపి నాయకుల తప్పుడు హామీలను నమ్మవద్దని వారి మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మరోసారి కరెంటు కష్టాలు తప్పవని ఆయన హెచ్చరించారు.రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలన్నారు.అనంతరం ఆయా గ్రామాల్లోని మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

ఘన స్వాగతం పలికి, గజామాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మార్క్ ఫెడ్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, మాజీ ఎంపిపి మ్యాకల రజని, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు సంధ్య,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఏకగ్రీవ తీర్మానం చేసిన పలు సంఘాల సభ్యులు, గొల్లపల్లి గ్రామస్తులు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావుకే ఉంటుందని గొల్లపల్లి(నిమ్మపల్లి) గ్రామస్తులతో పాటు వెంకట్రావు పేట గ్రామంలోని వృద్ధుల సంఘం, వికలాంగుల సంఘం, గ్రామాభివృద్ధి కమిటీ, రజక సంఘాలతో పలు కుల సంఘాల సభ్యులు తీర్మానం చేశారు. అనంతరం తీర్మానం చేసిన సంఘం సభ్యులకు చల్మెడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కేసీఆర్

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్దపీట వెస్తున్నరని రామగుండం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం 36వ డివిజన్ మహిళలు కోరుకంటి చందర్ సమక్షాన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళ సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు. జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఒప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్లతో ప్రారంభించి, కార్పోరేట్ వైద్యం పెద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలని, నా కుటుంబంలో జరిగిన విదంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ, మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు.రామగుండంలో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు. ఈ ఊరులో ఉండని వాళ్లు, ఈ ఊరుకు ఎమి చేయని వారు, ప్రజలను మోసం చేసేందుకు మాయమాటాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నరని, ప్రజలు వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపొందిచారని తెలిపారు.రైతు బంధు ఎకరాకు ఏడాదికి 16 వేల రూపాయలు, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా,ప్రతి ఇంటికి ధీమా పథకం, ఒక కుటుంబానికి 4 వేల రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన, తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు 5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు 3 వేలు, అర్హులైన లబ్ధిదారులకు 4వందల రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతగా నిలువాలనీ, కారు గుర్తు కు ఓటు వేసిగెలిపించాలన్నారు. 36 వ డివిజన్ అధ్యక్షుడు కరక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి,బాలరాజ్ కుమార్, చెలకలపల్లి శ్రీనివాస్, జెవి రాజు, హరిష్ రెడ్డి,అనుముల కళావతి, శాంతలక్ష్మి, లవీనా, గుంపుల లక్ష్మి నర్సింగ్, ఆకుల బాబన్న, జిట్టవెన వేణు, స్వాతి, రాజేష్, హఫీజ్, ఇందిరా, రజిత, సరోజన, సూజత, నవీనా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జోరు... భారీ చేరికలు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, నవంబర్ 04, (మనం న్యూస్): గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మానకొండూరు మండలంలోని శ్రీనివాసనగర్, జగ్గయ్యపల్లి తొటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ శ్రేణులు, మహిళలు, గ్రామ ప్రజలుఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రకటించిన గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. కవ్వంపల్లి సత్య నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అయినా మాజీ ఎంపీపీ. శ్రీగిరి

రంగారావు, నల్గొండ మాజీ సర్పంచ్ సురేందర్ రావు, పర్లపల్లి.మాజీ సర్పంచ్ దొంత సుజాత శ్రీనివాస్, తదితరులు కాంగ్రెస్ పార్టీలోచేరారు. అలుగునూర్ (8వ డివిజన్)కు చెందిన దాదాపు వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు కవ్వంపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు.

కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 04, (మనం న్యూస్): సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు కోరారు. మండలంలో రోజుకొక ఊరు చొప్పున చీటి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం సింగారం, బండలింగంపల్లి గ్రామాల్లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, పార్టీ మండల అధ్యక్షుడు వరస కృష్ణహరి, సీనియర్ నాయకులు అందె సుభాష్ కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలని కోరారు. బీఆర్ ఎస్ సంక్షేమ పథకాలే పార్టీని గెలిపాస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ గుళ్ళ పెల్లి నర్సింహారెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు జంగిడి సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి,గ్రామశాఖలఅధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

- బీఆర్ఎస్‌కు దెబ్బమీద.. దెబ్బ
- కాంగ్రెస్‌పార్టీలో చేరిన ఉద్యమకారులు

పెద్దపల్లి, నవంబర్ 03, (మనం ప్రతినిధి): పెద్దపల్లి నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీల పాత్ర పోషించిన ఉద్యమ కారులు కారు దిగి చేయి పట్టుకున్నారు. వారిని ఏఐసీసీ పరిశీలకులు తెలంగాణరాష్ట్రం అధ్యక్షుల సమక్షంలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఐలయ్యయాదవ్ ఆయన అనుచరులు స్వరాష్ట్రం కోసం పోరాటం చేశారని, పెద్దపల్లి నియోజకవర్గంలో తెలంగాణ వాదాన్ని మొట్టమొదటి సారి వినిపించిన ఐలయ్య యాదవ్‌తో పాటు తోటి సభ్యులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన వారికి ఎలాంటి పదవులు, గౌరవం ఇవ్వకుండా ఉద్యకారులను బీఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూసిందని, రాబోయే ఎన్నికలలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులందరూ ఏకమై గద్దెదించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యమకారులకు మేలు జరుగుతుందని, మంచి గుర్తింపు లభిస్తుందని విజయరమణారావు అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

తనయుని కోసం తల్లి ప్రచారం

- గడపగడపకు వొడితల పద్మశ్రీ

హుజురాబాద్ టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కోసం ఆయన తల్లి పద్మశ్రీ శనివారం మండలంలోని బోర్నపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్‌తో తమ కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని, ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రణవ్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల వివరిస్తూ ఆమె ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారపు అలవాట్లు అలవర్చుకోవాలి

- పాలకుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల సందర్శన
- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, నవంబర్ 04, (మనం ప్రతినిధి): విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ విద్యార్థులకు సూచించారు. శనివారం అదనపు కలెక్టర్ పాలకుర్తి మండలంలోని ఎఫ్.సీ.ఐ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి మంచి ఆరోగ్యం అవసరమని, చిన్నప్పటి నుండి మంచి ఆహారపు అలవాట్లు ఉంటే మంచి ఆరోగ్యం లభిస్తుందని, విద్యార్థి దశ నుండే పౌష్టికాహారం అలవర్చుకోవాలని సూచించారు. మన దేశంలో ఆహారపు నిలువలు అధికంగా ఉన్నప్పటికి పౌష్టికాహారం లోపాలు పిల్లలు అధికంగా ఉంటున్నాయని, దీని నివారణ కోసం పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న స్థలాన్ని వెంటనే కల్టివేటర్‌తో చదును చేయాలని, ఇక్కడ మట్టి పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు కోసం భూమి చదును చేసి, నీటి సరఫరా కోసం చిన్నపాటి కాల్వలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు హేమలత, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం

జమ్మికుంట, నవంబర్ 04, (మనం న్యూస్): జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యుడు అరుకాల వీరేశలింగం కాంగ్రెస్ పార్టీలో చేరారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం శుక్రవారం రోజున హైదరాబాద్ లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు టీ ఈసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారి స్వగృహం కొత్తపల్లిలొ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా అరుకాల వీరేశ లింగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నా మాతృ పార్టీ అన్ని అన్నారు.నా స్వంత పార్టీ లోకి రావడం సొంత ఇంటిలోకి వచ్చినట్లుగా చాలా ఆనందంగా ఉందని, గర్వంగా ఉందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం మైనార్టీ కాంగ్రెస్ సెల్ చైర్మన్ ఎండీ. సలీం పాషా, ఖిఇ సెల్ చైర్మన్ గొట్టే ప్రభు దాస్, డాక్టర్ మడిపల్లి అశోక్, చిన్నింటి నాగేందర్, చిలువేరు రాజమౌళి , పోతుల శ్రీనివాస్, పందిళ్ళ శంకర్, గుర్రపు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

యువగర్జన సభను విజయవంతం చేయండి

- విద్యార్థి, యువజన విభాగం నాయకులు

వేములవాడ, నవంబర్ 4 (మనం న్యూస్) : వేములవాడలో ఈ నెల 6వ తేదిన జరిగే విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువగర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి, యువజన విభాగం నాయకులు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యువగర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశామని తెలిపారు. ఈ సమావేశంలో యువజన నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గోలి మహేష్, నిమశెట్టి విజయ్,నరేష్, రాజేందర్ వనపట్ల సందీప్ రెడ్డి, పోతు అనిల్, చెట్టిపెల్లి నరేష్, వంగ ప్రవీణ్, పసుల అంజి, కొడగంటి శ్యామ్, నీరటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు రెండు నామినేషన్ల స్వీకరణ

జ్యోతి నగర్, నవంబర్ 4, (మనం న్యూస్): రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో రెండవ రోజు 2 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో భారతీయ జనతా పార్టీ తరపున కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థి ముడిమల్ల కీర్తి కాంత్‌లు నామినేషన్ దాఖలు చేశారని రామగుండం రిటర్నింగ్ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రి కేటీఆర్‌పై గల్ఫ్ కార్మికుల పక్షాన పోటీ

- ఈ నెల 9న సిరిసిల్లలో నామినేషన్ వేయనున్న దొనికేని కృష్ణ

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గల్ఫ్ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్ కార్మికులు పోటీకి సిద్ధమయ్యారు. తమ హక్కులను తామే సాధించుకునేందుకు వ్యూహాత్మంగా ప్రణాళికను రూపొందించుకున్నారు.ఈ మేరకు సిరిసిల్ల నియోజకవర్గం నుండి రాష్ట్ర మంత్రి కేటీఆర్ పై గల్ఫ్ కార్మికుల పక్షాన జీడబ్ల్యూఏసి కన్వీనర్ దొనికని కృష్ణను పోటీలో దింపారు.ఈ నెల 9న సిరిసిల్లలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల అధ్వర్యంలో నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని గల్ఫ్ కార్మికులు అవేదన వ్యక్తం చేశారు.ఎన్నారై పాలసీ సాధన కోసం ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నపం చేసిన పట్టించుకోవడం లేదన్నారు. అన్ని దేశాల్లో గల్ఫ్ సంఘాలను ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల సమస్యలపై అవగాహన కల్పిస్తున్న కూడా సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. గతంలో కేసీఆర్ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఎన్ఆర్ఎస్ఐ పాలసీని ఏ ర్పాటు చేసి, చనిపోయి న కా ర్మికులకు రూ.5లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఏ జెంట్ల మోసాల ను అరికట్టేందుకు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు గల్ఫ్ కార్మికుల సమస్య లను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి దాదాపు 2వేల మందికి పైగా గల్ఫ్ కార్మికులు మృతిచెందారని, వారికు టుంబాలు అనాథలుగా మారారని తమ గోసను వెళ్ళబోసకున్నారు. తెలంగాణలో అభివృద్ధి జరిగితే ఇక్కడు న్న వారు గల్ఫ్ దేశాలకు ఎం దుకు వలస వెళ్తున్నారని ప్రశ్నించారు. సిరిసిల్ల, కామారెడ్డి వేములవాడ, మానకొండూర్ తదితర నియోజకవర్గాల్లో గల్ఫ్ కార్మికుల తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గల్ఫ్ కార్మికుల సత్తా ఏందో చూపిస్తామని హెచ్చరించారు.

సిరిసిల్లలో నిర్వహించే నామినేషన్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ ల్ఫ్ కార్మికుల కుటుంబాలు పాల్గొనితమసత్తాను ప్రభుత్వానికి చూపించాల ని పిలుపునిచ్చారు.

గులాబీ జెండాలతో స్వాగతం పలికిన గ్రామాలు

- బతుకమ్మ కోలాటం నృత్యాలతో మహిళల ఘన స్వాగతం

చిగురుమామిడి, నవంబర్ 04, (మనం న్యూస్): చిగురుమామిడి మండల పరిధిలోని నవాబుపేట గాగిరెడ్డిపల్లి ,గునుకులపల్లి ఇందుర్తి, ఓబులాపూర్, లంబాడి పల్లి, సీతారాంపూర్ గ్రామాలలో రెండోదప ఎన్నికల ప్రచారం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అభ్యర్థి ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోరుకుంటుందని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తుందని తెలిపారు. గత పాలకుల పాలనలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతన్నకి సాగునీరు కోసం కాలువల ద్వారా గోదావరి జలాలను అందించిందని మరిన్ని ప్రాజెక్టులు నిర్వహించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం ఉన్నదని తెలిపారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత నిచ్చి మహిళలను చైతన్య పరుస్తుందని చెప్పారు. ముచ్చటగా మూడవసారి తమ ఆశీర్వాదం కోసం వచ్చానని ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. రైతుబంధు, రైతు బీమాతో పాటు రుణమాఫీ తప్పకుండా విడుదల చేస్తామని రైతులకు భరోసానిచ్చారు. కేసీఆర్ బీమా కింద ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా సౌకర్యం తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం అన్నపూర్ణ పథకం కింద అందించడం జరుగుతుందని అలాగే మహిళా సమాఖ్య సొంత భవనాల ఏర్పాటు మహిళలకు 400 కే గ్యాస్ సిలిండర్ సౌభాగ్య లక్ష్మి కింద వేద మహిళలకు జీవన భృతి కెసిఆర్ ఆరోగ్య రక్ష కింద 15 లక్షల ఆరోగ్య భీమ అగ్రవర్ణ పేదలకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకుల పాఠశాలలో మైనార్టీ సంక్షేమం పథకం కింద గురుకుల జూనియర్ కళాశాలలను డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి మాజీ వైఎస్ ఎంపీపీ అందే సుజాత టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి సర్పంచులు సుద్దాల ప్రవీణ్ సన్నిల వెంకటేశం,బొయిని శ్రీనివాస్, జక్కుల రవి బెజ్జంకి లక్ష్మణ్ హుస్నాబాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత మాజీ మండల అధ్యక్షులు రామోజీ కృష్ణమాచారి జిల్లా రైతుబంధు నాయకులు సాంబార్ కొమురయ్య, ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు,

రామగుండంను గ్రీన్ సిటీగా మారుస్తా

- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని,నవంబర్ 4, (మనం న్యూస్): తాను ఎమ్మెల్యేగా గెలిచాక రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని గ్రీన్ సిటీగా మారుస్తానని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు.శనివారం పోతన కాలనీ, న్యూ మారేడుపాకలో ఇండిపెండెంట్ అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ...తాను అధికారంలో ఉన్నపుడు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసానని, ప్రతి డివిజన్‌లో కమ్యూనిటిహాల్స్ ,మహిళా భవనాలకు నిధులు సమకూర్చానని అన్నారు. కాని ఇంత వరకు అవి పూర్తి చేయలేదని,నేను తీసుకవచ్చిన వందల కోట్ల రూపాయల పనులు ఇప్పటికీ పూర్తి చేయలేదని విమర్శించారు. తిరిగి నన్ను గెలిపించుకుంటే మీకు 24 గంటలు మంచి నీరు అందించి, ఈ ప్రాంతాన్ని గ్రీన్ సిటీగా మర్చి, కాలుష్య రహిత ప్రాంతగా అభివృధి చేసి చూపిస్తానని, వరల్డ్‌బ్యాంకు నుంచి నిధులు తీసుక వచ్చే సత్తా తనకు ఉందని, ఆ నిధులతో రామగుండంని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఇవి నాకు చివరి ఎలెక్షన్స్ అని, ఓటు వేసి మళ్లీ గెలిపిస్తే ఈ ప్రాంత రూపు, రేఖలు మారుస్తానని తెలిపారు. కొంత మంది వందల కోట్లు ఖర్చుపెట్టి మిమ్మల్ని మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని, అటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఈ ప్రాంతం మళ్ళీ అభివృద్ధి చెందాలంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ కుమార్, లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్ రవి నాయక్, కడారి సురేష్, లక్ష్మీనారాయణ, మేకల రమణ రెడ్డి, అనిల్, సురేష్, వెంకటేష్, కుమార్, శ్రవణ్, లక్ష్మీనారాయణ,రాజేష్ నాయక్, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్, వీరేశం, సునిల్, సురెందరు, అరవిందు, కిషోర్, రాకేష్ వాసు, కృప, శ్యామ్ రాజ్, నిఖిల్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఆలోచించండి.. అభివృద్ధికే పట్టం కట్టండి

- వేములవాడలో చల్మెడ సతీమణి సునీల ప్రచారం

వేములవాడ, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి పార్టీ అభ్యర్థి చల్మడ లక్ష్మీనరసింహారావును ఆశీర్వదించాలని వారి సతీమణి సునీల ప్రజలకు సూచించారు. ఇంటింటికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ శనివారం రోజున వేములవాడ పట్టణంలోని 17వ వార్డులో ఆమె ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సునీల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు, పేద ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.రానున్న రోజుల్లో కొత్త మేనిఫెస్టో పథకాలతో ప్రజల ముందుకు వస్తున్నారని,ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. మీకోసం, మీ సమస్యలను, పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరించడానికి వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమ్మరి శిరీష శ్రీనివాస్, నిమ్మశేట్టి విజయ్, మారం కుమార్, గూడూరు లక్ష్మి మధు, జడల లక్ష్మి శ్రీనివాస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాసాడి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బెల్లంపల్లి, నవంబర్ 4, (మనం న్యూస్): తాండూరు మండలంలోని బోయపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ సమక్షంలో ఇడిగినాల పురుషోత్తం, ఇప్ప చంద్రమౌళి, మోతే వెంకటస్వామిలు, జాయిన్ అయ్యారని రానున్న రోజుల్లో తాండూరు మండలంలోని ముఖ్య నాయకులు అనుచరులు మొత్తం కాంగ్రెస్ గూటికి చేరేలా తమ ప్రయత్నాలు ఉంటాయని తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టు మురళీధర్ రావు, సిరంగి శంకర్, నల్లాల మహేష్, రత్నాకర్ రావు, పెరం శ్రీనివాస్, దామోదర్, ఈసా, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చా

- జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ ఈటెలకు అమ్ముడుపోయాడు
- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, నవంబర్ 04, (మనం న్యూస్): తను రాజకీయాల్లోకి వచ్చిందే హుజురాబాద్ నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జమ్మికుంటలోని, నగురం, వావిలాల,పాపక్కపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను ఘనంగా పెట్టి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. సాధించిన తెలంగాణ ను ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పదానికి నడిపించిన మహర్షి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీ కి వెళ్తుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కొత్త మేనిఫెస్టో రూపొందించారని, మేనిఫెస్టోలో పేద ప్రజల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ టిఆర్ఎస్ పార్టీ మీద గెలిచి ఈటెల రాజేందర్ ఇచ్చే కోట్ల రూపాయలకు కక్కుర్తి పడి బిజెపి పార్టీలో చేరాడన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పింగళి రమేష్, నాగారం గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపీటీసీ తిరుపతిరావు, నగురం గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ రావు,లింగారావ్, వావిలాల ఎంపీటీసీ మర్రి మల్లేశం ,గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్, ప్రసాద్, పాపక్కపల్లి గ్రామ అధ్యక్షుడు భుజంగరావు, గ్రామ సర్పంచ్ మహేందర్లతో పాటు నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

- బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్

తిమ్మాపూర్, అక్టోబర్ 4, (మనం న్యూస్): మానకొండూర్ నియోజకవర్గం అసెంబ్లీ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ప్రజా దీవెన యాత్రలో ప్రజలతో మమేకమవుతూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రజా దీవెన యాత్రకు గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొంటూ బ్రహ్మరథం పడుతూ మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం పెట్టి ఆశీర్వదిస్తున్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూరు మండలంలోని కొండప లకల, పచ్చునూరు తో పాటు గ్రామాలలో ఇంటింటికి బిజెపి నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండపల్కల గ్రామంలో ఐకేపీ సెంటర్ ను పరిశీలించి హమాలిలతో మాట ముచ్చట మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ గత 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలోఅభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రంలో నియంతృత్వ అరాచక పాలన కొనసాగుతుందని, గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభు త్వం విఫలం చెందిందన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వధించి అసెంబ్లీకి పంపిస్తే సమర్థవంతమైన పాలనతో మానకొండూర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని హామీ ఇస్తూ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్, సీరియల్ నాయకులు ఎడ్ల జోగి రెడ్డితో పాటు బిజెపి జిల్లా, మండల నాయకులతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన బిఆర్ఎస్, యువజన సంఘాల నాయకులు

శంకరపట్నం, నవంబర్ 04, (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, యువజన సంఘాల నాయకులు శనివారం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్, మానకొండూరు నియోజకవర్గం అభ్యర్థి ఆరెపల్లి మోహన్ సమక్షంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి సంజయ్‌తో పాటు మోహన్‌లు కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిజెపిలో చేరిన వారిలో కేశవపట్నం గ్రామానికి చెందిన యువ నాయకులు మోకు దెబ్బ గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు శివ, గూళ్ళ రాజు, గూళ్ళ కృష్ణ, గుల్ల రమేష్, బొజ్జ ప్రవీణ్, అనిల్, జీవన్, తిరుపతి, వెంకటేష్, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మధు, సంబా ,అనిల్, వెంగళ కార్తీక్ ,బెల్లం సమ్మయ్య, ముత్తారం గ్రామానికి చెందిన నూనె నరేష్ ,ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు నూనె సమ్మయ్య, నూనె మహేష్, కనకం విజయ్, కనకం అరవింద్, కనుక ఆదిత్య, ఆమదాలపల్లి గ్రామానికి చెందిన జంగోని పరశురాములు, మహిపాల్ రెడ్డి, ఎరడపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జంగిలి శ్రీనివాస్, జంగిలి నాగార్జున, నేదురు శ్రీనివాస్, రాజాపూర్ గ్రామానికి చెందిన చింతరెడ్డి రజనీ కాంత్ రెడ్డి, గొర్ల సతీష్, తాడికల్ గ్రామానికి చెందిన రాణవేణి మణికంఠల, వెంకటేష్, గొల్లపల్లి గ్రామానికి చెందిన అరుణ్, బాలు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్ ,మాజీ ఎంపీపీ దొంగల రాములు, మండల మండల ప్రధాన కార్యదర్శి కోయడ అశోక్, ఉపాధ్యక్షులు ఎలుక పెల్లి సంపత్, జానపట్ల రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కానకం సాగర్, దాసరి సంపత్, బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, వివిధ గ్రామాలకు చెందిన బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమంపై కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 04, (మనం న్యూస్): పట్టణ 15 వ వార్డు కౌన్సిలర్ తోట మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్‌కుమార్ బిఆర్ఎస్ ప్రభుత్వం 15 వ వార్డు అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులు, చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మీద కరపత్రాన్ని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన లగిశెట్టి

సిరిసిల్ల, నవంబర్ 04, (మనం న్యూస్): బిజెపి తిరుగుబాటు అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ శనివారం సిరిసిల్ల నియోజకవర్గ బరిలో దిగేందుకు నామినేషన్ దాఖలు చేశారు. భారతీయ జనతా పార్టీ టికెట్ ఆశించిన ఆయనకు పార్టీ అధిష్టానం మొండి చేయి చూపించడంతో బిజెపి రెబల్‌గా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన పెద్ద ఎత్తున అభిమానులతో కలిసి పట్టణంలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం రిటర్నింగ్ అధికారి ఎదుట నామినేషన్ పత్రాలను సమర్పించారు.

నామినేషన్ దాఖలు చేసిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు శనివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దుద్దిల్ల శ్రీధర్‌బాబు తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ముందుగా మంథని మండలం కన్నాల గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాయలంలో, మంథని పట్టణములో శ్రీమహాలక్ష్మి ఆలయములో శ్రీధర్‌బాబు ప్రత్యేక నిర్వహించి మంథని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మంథని, నవంబర్ 04, (మనం న్యూస్): మంథని మండలంలోని గాజులపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాలకు చెందిన రోడ్డ ఆదర్స్,జెట్టి కనకయ్యలు మృతి చెందగా వారి కుటుంబాలను శనివారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధుకర్ పరామర్శించారు. మంథని పట్టణం లోని పోస్టుమార్గం గదిలో ఆదర్శ్, కనకయ్యల మృతదేహాలను సందర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన మృతుల కుటుంబసభ్యులను ఓదార్చారు. ఏగోలపు శంకర్‌గౌడ్, జంజర్ల శేఖర్‌లతో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీధర్‌బాబు

మంథని, నవంబర్ 04, (మనం న్యూస్): మంథని పట్టణంలో శనివారం మహాదేవపూర్ మాజీ జెడ్పిటిసి,పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, ఆయన సతీమణి బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి చల్లా రమ శనివారం దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మంథని మండలంలోని చిన్న ఓదాల,ధర్మారం,ఆరెంద గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ

జ్యోతి నగర్, నవంబర్ 04, (మనం న్యూస్): శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని రామగుండం రిటర్నింగ్ అధికారి జె. అరుణశ్రీ కోరారు. శనివారం ఎన్టిపిసి లోని మిలీనియం హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించి రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ఓటరు చైతన్య రథం ద్వారా, సాంస్కృతిక సారథి కళాకారులచే రామగుండం నియోజకవర్గమైన ప్రతి ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా స్వీప్ ప్రోగ్రామ్ ద్వారా విజయవంతంగా అన్ని ప్రాంతాల్లో చైతన్య యాత్ర నిర్వహించబడింది. కళాకారుల ఆటపాటలతో ప్రజల్లో అవగాహన పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని తెలిపారు. అక్టోబర్ 30 లోపు ఆన్లైన్ ఓటరు వెబ్సైట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులని తెలియజేశారు. రామగుండం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 214974 కి గాను పురుషులు 108233, మహిళల ఓటర్లు106716, తర్డ్ జెండర్ సంఖ్య 25, పోలింగ్ స్టేషన్ 259 గాను వివరించారు. నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు రెండువందల యాభై తొమ్మిది సెంటర్లు నూట తొంభై ఉన్నట్లు తెలియజేశారు. రామగుండంలోని అన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెరిగేలా మీడియా ప్రతినిధులు సైతం ఓటర్లను ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని రామగుండం రిటర్నింగ్ అధికారి కోరారు. ఎన్నికలలో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎన్టిపిసి టిటిఎస్ జ్యోతినగర్లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నవంబర్ 10 లోపు నామినేషన్లు సమర్పించాలని, ప్రభుత్వ సెలవు నాడు నామినేషన్ స్వీకరించడం జరగదని, నామినేషన్ స్వీకరణ, స్క్రూటిని ప్రక్రియకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమాలను అనుసరించి 50,000 కంటే ఎక్కువగా తరలిస్తున్న డబ్బులు జప్తు చేయడ జరిగింది. ఇందుకు సంబంధించి ఈరోజు నవంబర్ 4 నాటికి జప్తు చేసిన నగదు విలువ రూ. 74,45,000, దీనిలో వెండి ఆభరణాల విలువ, రూ. 39,41000 ఇందులో డాక్యుమెంట్స్ చూపించి తిరిగి రిలీజ్ చేసిన నగదు రూ. 34,45,000 ఆని తెలియజేశారు. నామినేషన్ వేసే అభ్యర్థుల సమయం,తేదీ నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వరకు అని తెలియజేశారు. నామినేషన్ వేసిన అభ్యర్థుల అఫిడేవిట్ వివరాలు ఎప్పటికప్పుడు వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు, అభ్యర్థుల ప్రచార సమయం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంతలవరకు అనుమతించమని తెలియజేశారు. నామినేషన్ దరఖాస్తు పత్రాలను ఉచితంగా జరుగుతుంది. పోలింగ్ స్టేషన్‌లో పి.ఒలకు, ఏ.పీ.ఓ.లకు రెండో విడత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. రామగుండం నియోజకవర్గంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, లా అండ్ ఆర్డర్ పకడ్బందిగా నిర్వహిస్తున్నామని, 24 గంటల పాటు అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ఆడియో, వీడియో అడ్స్, వీడియోస్, సాంగ్స్‌లకు డి.పి.ఆర్.ఒ. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎం.సి.ఎం.సి.(మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్)కమిటీ ఆమోదం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు . అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ఎన్నికల నియమాల ఉల్లంఘనల కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఓటర్లను ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి చేయడం వంటి అంశాలపై ఫిర్యాదు అందించేందుకు హెల్ప్ లైన్ నంబర్ 1950 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో ఉన్నందున ఎవరు కూడా ఆధారాలు లేకుండా యాభై వేల రూపాయలకు మించి అధిక నగదు తీసుకెళ్లరాదని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, పాలకుర్తి తహశీల్దార్ ఎం. జ్యోతి, అంతర్గతం తహశీల్దార్ పి. రామ్మోహన్ రావు, రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 04, (మనం న్యూస్): జిల్లాలోని రుద్రంగి పరిధిలోని సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మానాల, బడి తండా, మెగావత్ తండా, రుద్రంగి మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్స్ పరిశీలించి పోలింగ్ కేంద్రాల వద్ద ప్రహరీ గోడ, సీసీ కెమెరాల ఏర్పాటుపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అఖిల్ మహాజన్ మాట్లాడుతూ త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమ ఓటు ప్రశాంత వాతవరంలో వినియెగించుకునేల పోలీస్ శాఖ తరపున పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లా లోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసి సీసీ కెమెరాల ఏర్పాటు, ఎన్నికల సజావుగా జరిగేలా కట్టు దిట్టమైన ఏర్పాట్లు, అవసరమైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల దృష్ట్యా జిల్లాకి 200 మంది ఆఖిఊ సాయుధ బలగాలు రావడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి పాటిస్తూ పోలీస్ వారికి ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు. అనం తరం మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు టీం చెక్ పోస్ట్ తనిఖీలు చేశారు. అనంతరం మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్ట్‌ను తనిఖీ చేశారు, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నార. మద్యం, నగదు, ప్రజలను ప్రలోబపరిచే వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఆయన వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ కిరణ్‌కుమార్, ఎస్సై రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలు స్మార్ట్ ఫోన్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సంపత్

హుజురాబాద్ టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): పిల్లలు స్మార్ట్ ఫోన్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ ఆవుల సంపత్ పేర్కొన్నారు. శనివారం మహిళా శిశు, సంక్షేమ శాఖ అధ్వర్యంలో సైదాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా వినియోగం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, సినిమాలు చూసి, వయసులో వచ్చే మార్పుల వలన చెడు మార్గంలో వెళ్లి ఆకర్షణకు లోను కావద్దని, మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అలాగే ఓటు యొక్క అవశ్యకతను వివరిస్తూ సమాజానికి వికలాంగులు, వయోవృద్ధులు, నిర క్షరాస్యులు ఓటు వేసేలా సహాయం చేయాలని కోరారు. ఏదైనా సమ స్య ఉంటే చైల్ హెల్ప్ లైన్ 1098 సంప్రదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవిందర్, ఐసిపిఎస్ లీగల్ ఆఫీసర్ రాజు, కౌన్సిలర్ తేజస్విని, సోషల్ వర్కర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపరవైజర్ కుమారస్వామి, ఔట్ రీచ్ వర్కర్స్ రమేష్, స్వప్న, పోషన్ అభియాన్ రోమిలా, మహిళా శక్తి శైలజ, రోహిణి, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురేస్తాం

- బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 04, (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం పద్మనాయక కళ్యాణమండపంలో బిఆర్‌టియు అనుబంధ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గంగుల మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. కార్మికులు సమిష్టి కృషితో ముందుకు వెళ్ళాలని, లేబర్ యాక్టు ప్రకారం విధిగా భీమా చేయించు కోవాలన్నారు. కార్మికల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు ఎళ్ల వేళలా అందుబాటులో వుంటానని అభివృద్ధికి పాటు పడుతానన్నారు. స్వార్థ రాజకీయాల కోసం బిజెపి కాంగ్రెస్‌లు ఒకటవుతున్నాయని, కెసిఆర్‌ను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రూప్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మల్లేశం, రాఘవులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

మంథని, నవంబర్ 04, (మనం న్యూస్): మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కొత్త టెక్నాలజీతో పోగొట్టుకున్న ఫోన్ల గుర్తింపు

- బాధితునికి అప్పగించిన పోలీసులు

వేములవాడ, నవంబర్ 04, (మనం న్యూస్): వేములవాడ రూరల్ మండలం పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను వేములవాడ రూరల్ పోలీసులు సీఈఐఆర్ ద్వారా కనుక్కొని, బాధితులకు తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మారుతి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయ వచ్చని అన్నారు. తద్వారా కోల్పోయిన ఫోన్‌లను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ సిఈఐఆర్ ద్వారా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన వంశీ అనే వ్యక్తి ఫోన్ అందించటం జరిగిందని తెలిపారు. అనంతరం ఫోన్ పోగొట్టుకున్న బాధితులు తిరిగి అప్పగించినందుకు వేములవాడ రూరల్ పోలీస్ లకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

జమ్మికుంట రూరల్, నవంబర్ 04, (మనం న్యూస్): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో శనివారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామం గౌడ సంఘంతో పాటు పలు కుల సంఘాల సభ్యులు బిఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కౌషిక్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ తో మాత్రమే జరుగుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కష్టపడి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎప్పుడు ఏ ఆపద వచ్చిన మీ అందరికీ నేనున్నానంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధి జరగాలంటే కౌశిక్ రెడ్డితోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తానంటే ఆయన మాటలు నమ్మి మోసపోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఇనుగాల పెద్ది రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు శంతన్ రెడ్డి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

తిరుణహరి ప్రతిమకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో డాక్టరేట్

హుజురాబాద్ టౌన్, నవంబర్ 04, (మనం న్యూస్): హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామవాసి తిరుణహరి ప్రతిమకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ లభించింది. హన్మకొండ జిల్లా ఓగులాపూర్‌లోని కేర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతిమకు రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రసిద్ధ మేవార్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును అందించింది. 'డిజైన్, డెవలప్ మెంట్ అండ్ స్క్రీనింగ్ ఫర్ పాసిబిల్ ఫార్మకలాజికల్ ఆక్టివిటీస్ ఆఫ్ నావెల్ నైట్రోజన్ అండ్ ఆక్సిజన్ కంటేయినింగ్ హెటెరో సైక్లిక్ కాంపౌండ్స్ ' అనే అంశంపై యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. టి. రామమోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఆమె సమర్పించిన పరిశోధనా వ్యాసంపై ఆమెకు డాక్టరేట్ లభించింది. తిరుణహరి ప్రతిమ డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, కళాశాల బృందం అభినందనలు తెలిపారు.

బిజెపి అధికారంలోకొస్తే బండి సంజయ్ సిఎం

- లక్ష మెజారిటీతో గెలిచి కరీంనగర్ సత్తా చాటండి
- కర్నాటక ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల ఇంచార్జి మానప్ప ఒజ్జార్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బండి సంజయ్ కుమార్ ముఖ్యమంత్రిఅయ్యే అర్హత, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కర్నాటక లింగసుగుర్ శాసనసభ్యులు, కరీంనగర్ ఎన్నికల ఇంఛార్జీ మానప్ప ఒజ్జల్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో బీజేపీ ఖచ్చితంగా గెలవబోయే అసెంబ్లీ నియోజకవర్గాల్లో కరీంనగర్ అసెంబ్లీ మొదటి స్థానంలో ఉందన్నారు. మెజారిటీ ఎంత వస్తుందనే దానిపైనే ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. ఈ మేరకు తమకు నివేదికలు అందాయన్నారు. శనివారం జూబ్లినగర్ లో జరిగిన కరీంనగర్ రూరల్ మండల నాయకులు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల విస్తతస్థాయి సమావేశంలో మానప్ప ఒజ్జల్ మాట్లాడుతూ బండి సంజయ్ హార్డ్ వర్క్, కరీంనగర్ కార్యకర్తల కష్టపడే తత్వంవల్లే గెలుపు ఈజీగా మారిందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బండి సంజయ్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం కర్నాటక ఎమ్మెల్సీ, ఎన్నికల జోనల్ ఇంఛార్జీ కేశవప్రసాద్ మాట్లాడుతూ బండి సంజయ్ స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారని, తెలంగాణ అంతటా ప్రచారం చేయాల్సిన పరిస్థితుల నేపథ్యంలో ఎవరి బూత్ పరిధిలో వారే బండి సంజయ్‌లా వ్యవహరించాలని, మీరే ఇంటింటికీ అత్యధిక ప్రచారంతో గెలిపించాలి అని కార్యకర్తలను కోరారు. ''కర్నాటకలో మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప ఎన్నికల సమయంలో తన అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకేసారి వెళ్లి నామినేషన్ వేస్తారని, ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం చేస్తారని తెలిపారు. పోలింగ్ బూత్ సభ్యులే ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసి యడ్యూరప్పను గెలిపిస్తారని, అందువల్లే యడ్యూరప్ప కర్నాటకలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ బండి సంజయ్ కు అత్యంత ప్రజాదరణ ఉన్న నేపథ్యంలో బండి సంజయ్‌ను లక్ష మెజారిటీతోగెలిపించాలనిఆయనపిలుపునిచ్చారు.

ఓటర్లను మభ్య పెట్టేలా కొనసాగుతోన్న అభివృద్ధి పనులను నిలిపివేయాలి

- బిజెపి దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మారుతి

కరీంనగర్, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న సందర్భంలో కరీంనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టర్లు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నిర్వహిస్తోన్న పైపులను, డ్రైనేజ్, రోడ్డు పనులను నిలిపివేయించి, ఎన్నికల అనంతరం కొనసాగించాలని కోరుతూ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గం మారుతి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బిజెపి నాయకులు మిర్యాలకర్ ఆనంద్, బాసం కుమార్, ఎ.మల్లయ్య తదితరులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధితోపాటు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇలాంటి పనులు నిర్వహిస్తున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం తమ ఉద్దేశ్యం కాదని, ఏనాడో మంజూరైన పనులను ఎన్నికల సమయంలో ప్రారంభించి, కొనసాగించడమేమిటని ప్రశ్నించారు. ఓటర్లను ఆకర్షించే విధంగా కొనసాగుతోన్న పనులను నిలిపివేసి ఎన్నికల అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్ పట్టణాధ్యక్షులు శ్రీనివాస్

లక్షెట్టిపేట్, నవంబర్ 04, (మనం న్యూస్): బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక 15వ వార్డులో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు చేయాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు విన్నట్లయితే మరో పది సంవత్సరాలు అభివృద్ధి వెనక్కి పోవడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే లక్షెట్టిపేట్ మున్సిపాలిటీగా మారిందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడంలో విజయం సాధించిందన్నారు. పథకాలు అందరివారికి మళ్లీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,పార్టీ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, 15వ వార్డ్ కౌన్సిలర్ షబాన సజ్జు , కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ షాహిద్ అలీ, కౌన్సిలర్ మెట్టు కళ్యాణిరాజు, కౌన్సిలర్ సురేష్ నాయక్, సీనియర్ నాయకులు మోహన్, షేక్ చాంద్ 15 వార్డ్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అన్వర్ ఖాన్, అనీష్ ఖాన్ షేక్, షాబుద్దీన్, నయీముద్దీన్, మహమ్మద్ షౌకత్ అలీ,ఎండి తాజుద్దీన్, మహమ్మద్ ఇంతియాజ్ ఖాన్, మహమ్మద్ ఖలీమ్, మహమ్మద్ బాబా, మమ్మద్ ఫసిద్దిన్, మహమ్మద్ ఇసాక్ పార్టీ కార్యకర్తలు 15వ వార్డ్ బిఆర్ఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

రసమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు

మానకొండూర్, నవంబర్ 04 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో రసమయి బాలకిషన్‌కు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి వి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని శంషాబాద్ గ్రామంలో కులసంఘాల నాయకులు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్‌లు డోల్ల రమేష్, దేవా సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ కోహెడ రాజయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బూస సంతోష్, ఉపాధ్యక్షులు బాకారపు రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేరుగు సంపత్, గట్టు మచ్చయ్య గౌడ్, కొండ బాలయ్య, బాకరపు రాజయ్య, గట్టు రాజయ్య, ఎరుకల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్యే ప్రధాన పోటీ

మంచిర్యాల, నవంబర్ 04, (మనం న్యూస్): చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య ఇక హోరాహోరీ ప్రచారం తప్పదనిపిస్తోంది. శనివారం ఈ నియోజకవర్గంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పార్టీ అగ్రనాయకుల ప్రచార శైలి చుస్తే ఎవరికైనా అర్థం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ గూటికి చేరిన గడ్డం వివేక్ వెంకట్ స్వామి ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ఆయనకు తోడుగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కూడా ఈ ప్రచారంలో ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సభలో బిఆర్ఎస్‌పై వివేక్ వెంకట్ స్వామి విమర్శల బాణాలను సంధించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి లాంటి అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని కూడా చాలా ఏళ్ల తర్వాత ప్రజలకు గుర్తు చేసారు. ఇక ఆట షురూ అయిందని వివేక్ చెప్పకనే చెప్పారు. మరోవైపు బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ కూడా కాంగ్రెస్ పై ఆరోపణలు చేసారు. పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత బోర్లకుంట కూడా ఈ ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఒకే రోజు పోటీలో ఉన్న ఇద్దరు అగ్ర నాయకుల ప్రచారంతో పోటీలో ఉన్న అభ్యర్థులకు కాకుండా ఓటర్లకు ఎన్నికల పరీక్షలు మొదలు అయినట్లుగా ఉందని చెప్పవచ్చు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన చెన్నూర్‌లో ఎట్టి పరిస్థితిలో నైన గెలుపు సాధించి గత పూర్వ వైభవాన్ని పొందాలని కాంగ్రెస్ కసిగా పావులు కదుపుతున్నది. గత పూర్వ వైభవ కల పొందుతుందా ..? లేదా అనేది ఇక ఓటరు దేవుళ్ళపై ఆధార పడి ఉన్నది. ఇక బారాసా పార్టీ కూడా మరోసారి ఇక్కడ విజయం సాధించి జండా ఎగురవేయడానికి తన రాజకీయ వ్యూహాలను అమలుచే యనున్నది. అయితే ఎలాంటి వ్యూహాలను అమలుచే యనున్నది..? అనేది ఎవరికీ అంతు చిక్కడం లేదు.ఇది ఇల ఉండగా ఇక్కడ రానున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ లెఫ్ట్ పార్టీల కూటమిప్రకారం కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీకి పొత్తులో భాగంగా కొత్తగూడెం తో పాటు చెన్నూర్ నియోజకవర్గాలు కేటాయించేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. అయితే అందిన సమాచారం ప్రకారం సి.పి.ఐ పార్టీ ఇక్కడ పోటీ చేయడం లేదు. కొత్తగూడెం నియోజకవర్గం తో పోటీ చేస్తు మరో ఎం.ఎల్.సి .తీసుకోవడానికి కాంగ్రెస్, సి.పి.ఐ పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. ఇరు పార్టీలు పొత్తులపై చర్చలు కొలిక్కి రావడం తో పొత్తు పొడిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇక్కడ నామినేషన్ వేయబోతున్నారు . అయితే వివేక్ వెంకట స్వామి పోటీ చేస్తారా లేక అయన కుమారుడు పోటీ చేస్తారా అనేది క్లారిటీ రావలసి యున్నది. ఇదిలా ఉండగా నిన్నటి నుంచి ఒక వార్తా ప్రచార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. చెన్నూర్ సీటును సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కేటాయించినట్లు, సిపిఐ అభ్యర్థిగా తెలంగాణ ధూమ్‌ధాం సృష్టికర్త ఉద్యమ కారుడు కళా కారుడు, స్థానికుడైన అంతడుపుల నాగరాజుకు సిపిఐ అధిష్టానం కేటాయించనున్నట్లు తెలుస్తోందని జోరుగా ప్రచారం జరిగింది.

బాల్క సుమన్ వివేక్ ఒకే సామాజిక వర్గం(మాల) కావ డంతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాగరాజు వైపు కాంగ్రెస్ సిపిఐ అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లుగా తెలుస్తోందని ప్రచారం హోరెత్తి పోతున్నది.

బిఆర్ఎస్ పాలనలోనే యువత ఆత్మహత్యలు

- బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, నవంబర్ 04, (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన యువత బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతోందని ఆర్మూర్ బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లుర్ మండలం గొట్టుముక్కల, బొంకన్ పల్లి, గ్రామాలలో పల్లె పల్లెకు అడుగులు వేస్తూ ఆదరాభిమానాలు చూపిస్తున్న జనంతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయమంటే నాయకుడిగా ఉండి ప్రజలకు చేరువకావాలని, బెదిరింపుల రౌడీయిజం కాదని ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నియోజవర్గంలో డ్రగ్స్,గుడుంబా, గంజాయి వంటి వాటికి యువతను బానిసలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. డబల్ ఇంజన్ సర్కార్ అయిన బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికి రెండు పెన్షన్లు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, ప్రజల తీర్పు ప్రధాని నరేంద్ర మోడీ వైపు మాత్రమే ఉండాలని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన రాకేష్ రెడ్డి ప్రజల జీతగాడే అని చెప్పుకొచ్చారు. సిలిండర్లపై సబ్సిడీ, యూరియా, సిసి రోడ్లు, ఆయుష్మాన్ భారత్, ఉపాధి హామీలాంటి పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనన్నారు. ఎంపీ ఎన్నికల్లో కవితను ఎంపీ అరవింద్ ఓడిస్తే ఇండ్లలో పింఛన్లు ఆగిపోయాయా అని ప్రజలను అడిగారు. భాజపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఒక్క వడ్ల గింజ తరుగు ఉండబోదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సురేష్ నాయక్, గంగ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లత పీర్ సింగ్, సంతోష్, గంగాధర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరికలు.

ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలైన వెల్మల్ తొండకూరు రామచంద్ర పల్లి గ్రామాల నుండి భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది బిజెపి పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. వారికి పైడి ఘనంగా స్వాగతం పలికి పార్టీని బలోపేతం చేసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

- కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు
- ప్రజాఆబీష్టం మేరకే చెన్నూరు నుండి పోటీ
- చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి
- కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

మందమర్రి, నవంబర్ 4 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ నియంత పాలన కొనసాగుతుందని దానిని సాగనంపడానికే ప్రజాభీష్టం మేరకు చెన్నూరు నుండి పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం మాజీ విప్ నల్లాల ఓదెలు నివాసంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో నల్లాల ఓదెలతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కుంటుపడిందని కెసిఆర్ కుటుంబ పాలనతో ప్రజలు, నాయకులు విసుగు చెందారన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి నియంత ముఖ్యమంత్రికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేశారని, గ్రావిటీ ద్వారా సులువుగా నీళ్లను తీసుకురాకుండా ఎత్తుపోతల పేరుతో రీ డిజైనింగ్ చేసి లక్ష కోట్లు దండుకున్న కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. కెసిఆర్ దోచుకున్న పైసలను ముక్కు పిండి వసూలు చేసి తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు ఖర్చు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ ఆగడాలకు అడ్డుకట్ట వేసి ఓటు ద్వారానే తగిన బుద్ధి చెప్పాలని వివేక్ వెంకటస్వామి కోరారు. సుమన్ పై వ్యతిరేకతతోనే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 2000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని కాంగ్రెస్ శ్రేణుల తాకిడికి తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు పారిపోతారని ఆయన జోష్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని నల్లాల ఓదెలు ఆధ్వర్యంలో చెన్నూరులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు చిర్రకుంట సర్పంచ్ వోడ్నాల కొమురయ్య,బిఆర్ఎస్ నియర్ నాయకులు , మంద తిరుమలరెడ్డి, గుడ్ల రమేష్, మహంతి అర్జున్‌ల తోపాటు సుమారు 2000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నల్లాల ఓదెలుతో కలిసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

మంథని, నవంబర్ 04, (మనం న్యూస్): మంథని మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన రొడ్డ ఆదర్శ (21) గ్రామశివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆదర్స్ శుక్రవారం రాత్రి ఇంటిలో నుండి బయటకు వెళ్లాడని తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకున్నట్లు తెలిసిందన్నారు. తమ కొడుకు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడుక ఆదని తమ కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నాయన్నారు. తగు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదర్శ కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన కిష్టంపేట బిఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల, నవంబర్ 04, (మనం న్యూస్): చెన్నూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ విప్ ,చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా శనివారం నియోజక వర్గంలోని కిష్టంపేటకు చెందిన బిఆర్ఎస్ వార్డు మెంబర్ గాదనవెన మహేష్, మాజీ గ్రామ అధ్యక్షుడు బైరి సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు రత్న రాంరెడ్డి, మాసిడి రాజేశం గౌడ్‌లు ఓదెలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం నల్లాల ఓదెలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని చెన్నూర్ లో గెలిపించడానికి నాయకులు అంతా కృషి చేయాలని, కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు.

రఘునాథ్‌ను గెలిపించాలని ఆయన సతీమణి ప్రచారం

మంచిర్యాల, నవంబర్ 04, (మనం న్యూస్): మంచిర్యాల నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లిని గెలిపించాలని కోరుతూ అయన సతీమణి స్రవంతి శనివారం మంచిర్యాల పట్టణంలో ప్రచారం చేశారు. స్థానిక జన్మభూమి నగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలను కలిసి పట్టణ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికిరాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని కోరారు.

రెండో రోజు జిల్లాలో నాలుగు నామినేషన్లు

కరీంనగర్, నవంబర్ 04, (మనం న్యూస్): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండవ రోజైన శనివారం కరీంనగర్, హుజురాబాద్ నియోజక వర్గాల్లో నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. కరీంనగర్ నియోజక వర్గం నుండి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున నర్మద తోటపల్లి నామినేషన్ దాఖలు చేయగా హుజురాబాద్ నియోజకవర్గం నుండి సిలివేరు రాజయ్య స్వతంత్ర్య అభ్యర్థిగా, పైడిపల్లి అంజయ్య అలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి ఒకటి, స్వతంత్ర్య అభ్యర్థిగా మరొకటి మొత్తం నామినేషన్లు సమర్పించారు.

అభివృద్ధి పేరిట నీతులు వల్లిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యనారాయణ

మంచిర్యాల, నవంబర్ 04, (మనం న్యూస్): చెన్నూర్ నియోజక వర్గంలో ఏదో అభివృద్ధి చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు నీతులు వల్లిస్తున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్లు తీసుకు వచ్చినట్లు ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు ఇది గమనించాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని, రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న భూములకు ముంపు నష్టపరిహారం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ నాలుగు సంవత్సరములోపు క్రాప్‌లోన్ రైతులకు కట్టిన లోన్ నాలుగు పర్సెంటేజ్ వడ్డీ మాఫీ కూడా ఇవ్వ లేదని, రైతులకు మందు బస్తాలను కూడా అందించలేదని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో రైతులు పండించిన పంటలను కూడా సక్రమంగా అమ్ముకోలేని దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. మోసపూరిత మాటలతో కాలం వెల్లబుచ్చిన బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, పేదల సంక్షేమం అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా కొనసాగుతోన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూర్యనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారతీయ జనతా పార్టీలో చేరికలు

మానకొండూర్, నవంబర్ 04, (మనం న్యూస్): మానకొండూరు మండల కేంద్రంలోని ఐదవ బూత్ మహంకాళి అమ్మవారి కాలనీ ప్రాంతానికి చెందిన చెందిన మహిళలు బూత్ అధ్యక్షురాలు కొండ్ర స్వప్న ఆధ్వర్యంలో శనివారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోడ సంధ్య, గసికంటి సంతోషి, కొండ్ర వసంత, ఎలుకపెల్లి స్వప్న, అలువాల ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల భవిష్యత్తుకి 23రోజులు కష్టపడండి

- ఎన్ని పనులున్నా ఓపిక చేసుకుని ఎన్నికలపై దృష్టి పెట్టండి
- నేలకొండపల్లి, కూసుమంచి బూత్ కమిటీల సమావేశాల్లో తుమ్మల, పొంగులేటి

నేలకొండపల్లి / కూసుమంచి, నవంబర్ 4(మనం న్యూస్)ః ఎన్నికల కురుక్షేత్రానికి ఇంకా తక్కువ రోజులే మిగిలి ఉన్నాయి... ఎన్ని పనులున్నా ఓపిక చేసుకుని ఎన్నికలపై దృష్టి పెట్టండి... ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేయండి... తద్వారా ఐదేళ్ల భవిష్యత్తు ఉంటుందని మేము హామీ ఇస్తున్నాం' అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామ ఫంక్షన్ హాల్లో, కూసుమంచి మండలంలోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల అవగాహన సమావేశం జరిగింది. వేర్వేరు సమయాల్లో జరిగిన ఈ సమావేశాలకు తుమ్మల, పొంగులేటి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో యావత్ తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా వెనుకబాటుకు గురైందని విమర్శించారు. రెండు సార్లు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈసారి కూడా ఓట్లు దన్నుకొని ప్రజలను మోసగించేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఈసారి జరగబోయే ఎన్నికల్లో డబ్బు ఎరగా చూపి ప్రజలను మభ్యపెట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వీటన్నింటిని తిప్పికొట్టాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. దాంతో పాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కల్పించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి ప్రజలకు ఉదాహరణగా చూపాలని సూచించారు. ఈ 23రోజుల పాటు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కొత్తపాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్ తో పాటు ఆయా మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా నియమించిన బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు బిఆర్ఎస్‌తోనే సాధ్యం

- కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి
- మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు

మధిర, నవంబర్ 4, (మనం న్యూస్): ప్రజా సంక్షేమ పథకాలు అమలు టిఆర్ఎస్ తోనే సాధ్యమవుతాయనిమళ్లీ అధికారంలోకొచ్చే బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరీ సహకారంతో మధిర మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు తన ప్రచార కార్యక్రమం సందర్భంగా ప్రజలను కోరారు.తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అని,కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తాం అని, సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000/- వేల రూపాయలు జీవన భృతి అందిస్తాం అని,ఆరోగ్య రక్ష కింద రూ. 15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప కృషి చేస్తామని, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం సహా ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మినీ ట్యాంక్ బండ్, ఇండోర్ స్టేడియం లాంటి అభివృద్ధిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని లింగాల కమల్ రాజు అన్నారు. ఈ సారి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మధిర ఎమ్మెల్యేగా తనను గెలిపించడం ద్వారా మధిర మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా ఆలోచించి ఒక అవకాశాన్ని తనకు కల్పించవలసిందిగా ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బల హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

మరిపెడ, నవంబర్ 4, (మనం న్యూస్): నామినేషన్ల ప్రక్రియ అవగాహనతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం డోర్నకల్ నియోజకవర్గం రెండవ రోజు నామినేషన్‌ల ప్రక్రియ పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మరిపెడ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 మీటర్ల పరిధిలో వాహనాలను నిలుపుదల చేయించాలన్నారు.కేవలం మూడు వాహనాలను మాత్రమే పోలింగ్ కేంద్రం పరిధిలోకి అనుమతించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.నామినేషన్లకు గాను నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించాలని ఎన్నికల అధికారులందరూ ఐడి కార్డులు ధరించి ఉండాలన్నారు. ఎన్నికల కేంద్రం పరిధిలో భద్రత పట్టిష్టంగా చేపట్టాలని అనుమతి లేనిదే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటులను సందర్శించి పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు.జిల్లా ఎన్నికల అధికారి వెంట డోర్నకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగారం గ్రామంలో ఎమ్మెల్యే కూతురు ప్రచారం

మహబూబాబాద్, నవంబర్ 04 (మనం న్యూస్): మహబూబాబాద్ నియోజకవర్గంలోని మహబూబాబాద్ మండలం సింగారం గ్రామంలో ఎమ్మెల్యే బాలత్ శంకర నాయక్ కూతురు తేజస్వి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శంకర్ నాయక్ గెలుపే లక్ష్యంగా గ్రామంలో ప్రతి ఓటర్ని కలిసి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు మేనిఫెస్టో ను ప్రతి ఓటర్ కి వివరిస్తూ శంకర్ నాయక్ తనయ (కుమార్తె) తేజస్వి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెల్ల శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ రంజిత్,టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ గ్రామ ఎంపీటీసీ తోట ఏకాంబరందర్శనం రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న సీనియర్ నాయకులు ములకలపల్లి మల్లేష్, మాడుగుల మధుసూదన్ రెడ్డి , గంగుల తేజమ్మ సర్పంచ్ ఎండి కరీం, చెట్ల యాకయ్య, నకరికంటి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు మాజీ సర్పంచ్ దంపతులు విరాళం

తొర్రూరు, నవంబర్ 4, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు - మాధవి దంపతులు రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. శనివారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందచేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారిని సన్మానించి, వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రాలు

- కర్నాటక ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు
- బిఆర్ఎస్ నీచ సంస్కృతికి నిదర్శనాలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ గాలే విస్తుంది
- టిపిసిసి మాజీ కార్యనిర్వహక అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్

ఖమ్మం, నవంబర్ 4, (మనం బ్యూరో): ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ గెలుపునకు బ్రహ్మాస్త్రాలు అని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, టిపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ జెట్టి కుసుమ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్కు అనుకూలమైన గాలి వీస్తుందని రాహుల్ గాంధీ జోడో యాత్రతో అది సాధ్యపడిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రకటించిన ఐదు గ్యారెంటీలతో అధికారం సాధ్య పడిందని ప్రకటించిన విధంగానే ప్రమాణ స్వీకారం రోజునే ఐదు గ్యారంటీ అమలకు సంతకాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిపై తెలంగాణ బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది వారి నీచ సంస్కృతికి నిదర్శనమని హితవు పలికారు. కాంగ్రెస్ పూర్తి చేసిన ప్రాజెక్టులను బిఆర్ఎస్ రీ డిజైన్ పేరుతో వేలకోట్ల స్కాములు చేసిందని తెలిపారు. మేడిగడ్డ కాళేశ్వరం, అన్నారం, సుందిల్ల డ్యాంలు కూడా భవిష్యత్తులో కూడా మంపునకు గురి అయ్యే అవకాశం ఉందని కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు హెచ్చరిస్తున్నారని అన్నారు. తానే ఇంజనీర్ అవతారం ఎత్తి డ్యాములు పై పూర్తి అవగాహన ఉన్నోడిలా ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇప్పుడు కాళేశ్వరం మేడిగడ్డపైలోపంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ను ప్రగతిభవన్ నుండి ఫామ్ హౌస్ కి తోలేందుకు సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆరుగారంటీల అమలకు మొదటి సంతకం చేయడం ఖాయమని తెలిపారు. అంతేకాకుండా టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతిపై ఛార్జ్ షీట్ లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ అధికార ప్రతినిధి బొజ్జా సంద్యారెడ్డి, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు మాహ్మద్ జావేద్, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మిక్కిలినేని నరేందర్, అబ్దుల్ ఆహాద్, గడ్డికొప్పుల ఆనంద రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

పాలేరు గడ్డ మీద గులాబీ జెండా ఎగరాలి

- ఇస్లావత్ తండాను దత్తత తీసుకుంటా : కందాళ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 4, (మనం న్యూస్): మండల పరిధిలోని ఇస్లావత్ తండా దమ్మాయిగూడెం కేశవపురం తెట్టెలపాడు తిప్పారెడ్డి గూడెం జల్లేపల్లి అజ్మీర్ తండా హైదర్ సాయి పేట పడమటి తండా ఆయా గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఒక్కసారి ఆలోచించాలి, ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే ముందు పోలీస్ వాళ్ళను పంపిస్తారు. కానీ నేను నా జనం దెగ్గరకు వస్తాను. సమస్య ఎక్కడున్నా నేనే వస్తా, సమస్య ఉందని పారిపోయే వాడు కాదు ఈ కందాళ. మీరు గెలిపించిన ఎమ్మెల్యే నేను..నన్ను అడిగే హక్కు మీకుంది..పని చేసే బాధ్యత నాకుంది..మీ ఆశీర్వాదం ఇలాగే కొనసాగి మళ్లీ ఈ పాలేరు గడ్డ మీద కేసీఆర్ గారి గులాబీ జెండా ఎగరాలి. మీకు మాట ఇస్తున్న ఇస్లావత్ తండాను దత్తత తీసుకుంటాను. వచ్చే వర్షాకాలం లోపు అన్ని సిసి రోడ్లు డ్రైనేజీలు వేయించే బాధ్యత నాది. పాలేరు ప్రజలు నాకు దేవుడు లాంటి వారు. మీరందరూ కలిసి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, ఎంపీపీ బోడ మంగీలాల్, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు ఎంపీటీసీ పులు గుజ్జు వెంకటేశ్వర్లు, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, అచ్చమ్మ, చంద్రనాయక్, దేవరం దేవేందర్ రెడ్డి, బోడ మంచ నాయక్, ఆలస్యం నాగేశ్వరరావు, చిర్రా కృష్ణయ్య, పుసులూరి రమేష్ ,ఉన్నం వెంకన్న, జక్కుల వీరన్న, పుసులూరి ధనుంజయ, గుగులోత్ శ్రీను, గుంటి పుల్లయ్య ,లపంగి రాములు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు

ఏన్కూరు, నవంబర్ 4, (మనం న్యూస్): కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని భీమ్లా తండా, మునియా తండా, భద్రుతండా, ఒంటెగుడిసె, రామా తండా, నాచారం, గంగుల నాచారం, కాలనీ నాచారం, మేడేపల్లి, రేపల్లెవాడ, రాజుల పాలెం, హిమాంనగర్, అక్కినాపురం తండా, భగవాన్ నాయక్ తండా గ్రామాల్లో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత నాచారం శ్రీఅద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మళ్లీ అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిం చాలని, తద్వారా నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, బిఆర్ఎస్ పథకా లనే కాపీ కొట్టి మేనిఫెస్టో రూపొందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలకే గ్యారంటీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని మదన్ లాల్ కోరారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావ డం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి చైర్మన్ భూక్య చందులాల్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్య శివ, వర్స మల్లేష్, వినోద్, భూక్య విజయకుమారి, ఉప సర్పంచులు నామ వెంకయ్య, వేముల రమేష్, నాయకులు యండ్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, ఏరువ నవీన్, ముదిగొండ నాగేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, శంకర్, నజీర్, వేణు, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- కాంగ్రెస్ లో చేరిన 100 కుటుంబాలు
- పాలకుర్తి అడ్డా నాదే అంటున్న ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర, నవంబర్ 4, (మనం న్యూస్): పెద్దవంగర మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని అవుతాపురం గ్రామం నుండి కుమ్మరి, గౌడ, యాదవ, మైనార్టీ, రజక సంఘాల నుండి దాదాపు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు, ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి అడ్డా మనదే అని, ఎక్కడినుండో ఇక్కడకు వచ్చి పెత్తనం చెలాయిస్తున్న పరాయి రాజకీయవాదులను తరిమికొట్టాలని, అందుకోసం ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి ప్రతి ఒక్కరు గెలిపించాల్సిన బాధ్యత మీ మీద ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సైకో గాళ్లకు, పిచ్చోళ్లకు ఆసుపత్రి కట్టిస్తా

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం నాశనం
- నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 4, (మనం న్యూస్): ఖమ్మంలో కొంత మంది సైకోలు, పిచ్చోళ్లు తిరుగుతున్నారని, వారి కోసం పిచ్చాసుపత్రి కట్టిస్తానని మంత్రి, బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. సభా స్థలి వద్ద శనివారం జరిగిన మీడియా సమావేశంలో పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం నగర ప్రజలు వేలదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ ఖమ్మం నియోజకవర్గంతో పాటు ఇతర అభ్యర్థులకు కూడా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ఆశీర్వాద సభలు ఎలా విజయవంతం అవుతున్నాయో మీకు తెలుసునని, ఈ సభ కూడా విజయవంతం అవుతుందని, అందుకే డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌ను ఎంచుకున్నామని తెలిపారు. ప్రజలు ఆశించిన స్థాయి కంటే ఎక్కువ మంది వస్తారనే అంచనాతో ఉన్నామన్నారు. ఇక్కడ వాకర్స్ కోసం ఒక సభా స్టేజ్ నీ ఏర్పాటు చేశామని, సీఎం కెసిఆర్ భద్రతా దృష్ట్యా చిన్న వేదికను తొలగించామని, తిరిగి ఆ స్టేజ్ ని యధా ప్రకారం నిర్మిస్తామని, దాని కోసం లక్ష రూపాయలు డిపాజిట్ ను కళాశాల అకౌంట్ లో కూడా చేశామని తెలిపారు. ఇది తెలియని కొందరు పిచ్చి వాళ్ళు నోటికి ఏదోస్తే అదే మాట్లాడుతున్నారని విమర్శించారు. కొంతమంది నన్ను సైకో అంటున్నారు, ఖమ్మం చుట్టూ పక్కల చాలా మంది పిచ్చి వారు, సైకో లు తిరుగుతున్నారు. ఎన్నికల తర్వాత ఆ పిచ్చి వాళ్ళ కోసం ప్రత్యేకంగా ఒక పిచ్చి వాళ్లందరికి ఆసుపత్రి నిర్మిసామన్నారు. అందులో వాళ్లకు ఆధునిక వైద్యం ఇప్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమే నాశనమైందన్నారు. మేమేమైనా గుడిని కానీ, చర్చిని కానీ, మస్జీద్ లను కానీ కూల్చామా, లేదా తిరిగి మేము ఆ స్టేజ్ నిర్మించబోమని చెప్పామా.. పనికిరాని మాటలు, ఊక దంపుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఖమ్మంలో ఇసుక, మట్టి మాఫియా చేస్తున్నాం అంటున్నారు. ఖమ్మంలో అస్సలు ఇసుక ఎక్కడ ఉంది. గోదావరి, గంగ కృష్ణా నదులు ఉన్నాయా..? ఉన్నది మున్నేరు, అది కూడా రాళ్లతో ఉందని అన్నారు. సిఎం కేసీఆర్ పాల్గొనే ఈ సభకు ప్రజలు ముందస్తుగానే హాజరు కావాలని, 4 గంటల వరకు సభ ముగుస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేస్తున్నామని, సీఎం కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఖమ్మం ఎంతలా అభివృద్ధి చెందిందో రాష్ట్రం మొత్తం అదే విధంగా అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికలు వచ్చాయి అంటే కాంగ్రెస్ వాళ్ళు ఊపుకుంటూ వస్తారని, వాళ్లు ఎప్పుడు కూడా తెలంగాణ ప్రజల గురించి ఆలోచించలేదని అన్నారు. వాళ్ళ పదవులు, అధికారం కోసం తప్పా..కాంగ్రెస్ మంచిగా ఉండి ఉంటే దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీ వచ్చేది కాదన్నారు. దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోటీ చేసే బీఆర్ఎస్ అందరినీ ప్రజలు గెలిపించాలని, ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎల్సి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

తడబడ్డా నిలబడ్డ ఆసీస్..

డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి ఆడిన ఆరు మ్యాచ్లలో ఐదు ఓడిన ఇంగ్లండ్.. పరువు నిలుపుకోవడానికి ఆడుతున్న మ్యాచ్లో ఆసీస్ను కట్టడిచేయడానికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదు. గత నాలుగు మ్యాచులలో బ్యాటింగ్లో వీరబాదుడు బాదుతున్న ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్తో ఆదిలో తడబడినా మిడిలార్డర్తో పాటు లోయరార్డర్ బ్యాటర్లు రాణించడంతో ప్రత్యర్థి ముందు పోరాడే స్కోరును నిలిపింది. అహ్మదాబాద్ వేదికగా ఈ ఇరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు వచ్చిన ఆసీస్ 49.3 ఓవర్లలో 286 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మార్నస్ లబూషేన్ (83 బంతుల్లో 71, 7 ఫోర్లు), కామెరూన్ గ్రీన్ (52 బంతుల్లో 47, 5 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (52 బంతుల్లో 44) రాణించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్కు వచ్చిన ఆసీస్కు ఆదిలోనే డబుల్ స్ట్రోక్ తాకింది. ట్రావిస్ హెడ్ (11)తో పాటు ఈ టోర్నీలో భీకర ఫామ్లో ఉన్న డేవిడ్ వార్నర్ (15)లు విఫలమయ్యారు. ఈ రెండు వికెట్లూ క్రిస్ వోక్స్కే దక్కాయి. 38 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన ఆసీస్ను స్టీవ్ స్మిత్, మార్నస్ లబూషేన్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకోవడంతో పాటు మూడో వికెట్కు 75 రన్స్ జోడించారు.

బ్రేక్ ఇచ్చిన రషీద్..

అర్ధ సెంచరీ దిశగా సాగుతున్న స్మిత్ను అదిల్ రషీద్ ఔట్ చేశాడు. కొద్దిసేపటికే వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ (3)ను కూడా రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన గ్రీన్తో కలిసి ఐదో వికెట్కు 61 పరుగులు జోడించిన లబూషేన్ను మార్క్వుడ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. గ్రీన్ - స్టోయినిస్ (35)లు ఆరో వికెట్కు 45 రన్స్ జతచేసి ఆసీస్ను భారీ స్కోరు దిశగా నడిపిస్తుండగా.. డేవిడ్ విల్లే కంగారూలను దెబ్బతీశాడు. 40వ ఓవర్లో గ్రీన్ను ఔట్ చేయడంతో ఆసీస్ ఆరో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత కొద్దిసేపు మెరుపులు మెరిపించిన స్టోయినిస్ను వుడ్ ఔట్ చేశాడు. కానీ ఆఖర్లో ఆడమ్ జంపా (19 బంతుల్లో 29, 4 ఫోర్లు) ధాటిగా ఆడి ఆసీస్ స్కోరును 280 మార్కు దాటించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ నాలుగు వికెట్లు తీయగా అదిల్ రషీద్, మార్క్ వుడ్లు తలా రెండు వికెట్లు తీశారు.

రచిన్ రవీంద్ర సూపర్ సెంచరీ..

నాలుగొందలు కొట్టిన కివీస్

వరల్డ్ కప్ డబుల్ హెడర్ తొలి మ్యాచ్లో న్యూజిలాండ్ జట్టు నాలుగొందలు కొట్టింది. బెంగళూరులో పాకిస్థాన్ పేస్ దళాన్ని చీల్చి చెండాడిన ఓపెనర్ రచిన్ రవీంద్ర(108 : 94బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్స్) వరల్ కప్లో మరో సెంచరీ బాదగా.. కెప్టెన్ కేన్ విలియమ్సన్ (95 : 79 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు) ధనాధన్ బ్యాటింగ్తో అలరిం చాడు. చివర్లో గ్లెన్ ఫిలిప్స్(41), మార్క్ చాప్మన్ (39), మిచెల్ శాంట్నర్(22 నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో కివీస్.. బాబర్ ఆజాం టీమ్కు 402 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. పాక్ బౌలర్లలో మహ్మద్ వసీం జూనియర్ 3 వికెట్లతో రాణించాడు.

రచిన్ రవీంద్ర(108)

సెమీస్ బెర్తులో నిలవాలంటే గెలవక తప్పని మ్యాచ్లో.. టాస్ గెలిచిన బాబర్ కివీస్ను బ్యాటింగుకు ఆహ్వానించాడు. బ్లాక్కాప్స్ యంగ్ ఓపెనర్ రచిన్ రవీంద్ర సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనర్ డెవాన్ కాన్వే(35)తో కలిసి తొలి వికెట్కు 68 పరుగులు జోడించాడు. హసన్ అలీ ఈ జోడీని విడదీసి పాక్కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, ఆ తర్వాత కేన్ విలియమ్సన్ రాకతో కివీస్ ఇన్నింగ్స్ టాప్ గేర్లో దూసుకెళ్లింది.

విలియమ్సన్ (95)

బొటన వేలి గాయం నుంచి కోలుకున్న కేన్మామ అండతో మరింత రెచ్చిపోయిన రవీంద్ర మూడో సెంచరీ బాదాడు. వీళ్లు రికార్డు స్థాయిలో రెండో వికెట్కు 180 రన్స్ జోడించారు. వరుస ఓవర్లలో ఇద్దరూ పెవిలియన్ చేరినా.. తర్వాత వచ్చిన మిచెల్, ఫిలిప్స్, శాంట్నర్ ధాటిగా ఆడి జట్టు స్కోర్ 400 దాటించారు. న్యూజిలాండ బ్యాటర్లు ధాటికి పాస్ స్పీడ్స్టర్ షాహీన్ ఆఫ్రిది 90 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఏడాది 24 వన్డేల్లో అతడు ఒక్క వికెట్ కూడా తీయకపోవడం ఇదే మొదటిసారి.

పాక్ బౌలర్ల చెత్త రికార్డు..

పోటీ పడి మరీ పరుగులిచ్చుకున్న పేస్ త్రయం

ఈ ప్రపంచకప్ ప్రారంభానికి ముందు తమది ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన బౌలింగ్ యూనిట్ అని, తమ బౌలర్లను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు దడే అని విర్రవీగిన పాకిస్తాన్ జట్టుకు కివీస్ భారీ షాకిచ్చింది. పాకిస్తాన్ పేస్ త్రయం షహీన్ షా అఫ్రిది, హరీస్ రౌఫ్, హసన్ అలీలు వరల్ కప్లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా న్యూజిలాండ్ తో జరుగుతున్న మ్యాచ్లో ఈ ముగ్గురూ పోటీపడుతూ ధారాళంగా పరుగులిచ్చుకున్నారు. పాకిస్తాన్ ప్రధాన పేసర్ షహీన్ అఫ్రిది పది ఓవర్లు వేసి వికెట్లేమీ తీయకుండా 90 పరుగులివ్వగా.. హరీస్ రౌఫ్ పది ఓవర్లు విసిరి ఒక వికెట్ పడగొట్టి 85 రన్స్ ఇచ్చాడు. ఇక హసన్ అలీ.. పది ఓవర్లలో ఒక వికెట్ తీసి 82 పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా వరల్ కప్లో పాకిస్తాన్ తరపున ఒక మ్యాచ్లో అత్యధిక పరుగు లిచ్చుకున్న బౌలర్ల జాబితాలో పోటీ పడి మరి రికార్డుల కెక్కారు. పాకిస్తాన్ తరపున వరల్ కప్లో ఒక మ్యాచ్ ఆడుతూ అత్యధిక పరుగులు సమర్పించుకున్నవారిలో హరీస్ రౌఫ్.. కొద్దిరోజుల క్రితమే ఆసీస్పై నమోదు చేసిన రికార్డు (పది ఓవర్లలో 83 పరుగులు) ను తానే బ్రేక్ చేశాడు. అంతకంటే ముందు ఈ రికార్డు 2019 లో హసన్ అలీ పేరిట ఉండేది. గత వరల్ కప్లో హసన్ అలీ.. ఇండియాతో మ్యాచ్లో పది ఓవర్లలో 84 పరుగులు ఇచ్చాడు. నేటి మ్యాచ్లో హరీస్ రౌఫ్.. ఈ రిక్కార్డులను బ్రేక్ చేశాడు. హరీస్ రౌఫ్ తర్వాత కొద్దిసేపటికే షహీన్ షా అఫ్రిది.. పది

ఓవర్లలో ఏకంగా 90 పరుగులు సమర్పించుకుని పాత రికార్డులన్నింటినీ తుడిపేశాడు. అంతే గాక గత 24 ఇన్నింగ్స్లలో ఒక్క వికెట్ కూడా తీయకుండా ఉండటం అఫ్రిదికి ఇదే తొలిసారి.

వరల్ కప్లో పాకిస్తాన్పై ఇదే హయ్యస్ట్ స్కోరు..

ప్రపంచకప్లో పాకిస్తాన్పై ఓ జట్టు 400 పరుగులు నమోదు చేయడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆస్ట్రేలియా.. ఇదే వరల్ కప్లో బెంగళూరులో 367 పరుగులు చేయడంఏ ఇది వరకు హయ్యస్ట్ స్కోరు. మొత్తంగా వన్డేలలో అయితే 2016లో ఇంగ్లండ్ జట్టు.. నాటింగ్హామ్ వేదికగా జరిగిన మ్యాచ్లో 444 పరుగుల భారీ స్కోరు చేసింది.



గెట్ రెడీ ఫోక్స్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న చిత్రం 'గుంటూరు కారం'. ప్రస్తుతం ఈ సినిమా ఫస్ట్ సింగిల్కు సంబంధించిన ఓ అప్డేట్ సోషల్ మీడియాను ఊపేస్తున్న విషయం తెలిసిందే. ఈ సాంగ్ సోషల్ మీడియాలో లీక్ అవ్వడంతో మేకర్స్ వేగం పెంచారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ అనౌన్స్మెంట్ చేశారు. ఎప్పుడెప్పుడా అంటూ మహేష్ ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న గుంటూరు కారం ఫస్ట్ సింగిల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. 'ధమ్ మసాలా' అంటూ సాగే ఈ సాంగ్ను వచ్చే మంగళవారం (నవంబర్ 07) రిలీజ్ చేయబోతున్నారు. అయితే అంతకంటే ముందే ఫ్యాన్స్ను ఖుషి చేయడం కోసం మరో అప్డేట్ ఇచ్చారు. ధమ్ మసాలా సాంగ్ ప్రోమోను చిత్రబృందం రేపు ఉదయం 11:07 గంటలకు విడుదల చేయనుంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సంబంధించి నాలుగు పాటలకు సంబంధించిన మేకింగ్తో పాటు ఓ చిన్న టాకీ పార్టు ఉందట. త్రివిక్రమ్ కూడా ఈ సారి బాబును మామూలుగా చూపించట్లేదని ఇన్సైడ్ టాక్. అతడు, ఖలేజా సినిమాలో క్యారెక్టర్లకు మాస్ తోడైతే ఏ రేంజ్లో ఉంటుందో మహేష్ రోల్ ఆ రేంజ్లో ఉంటుందట. ఇక ఆ మధ్య విడుదలైన గ్లింప్సుకు వీర లెవ ల్లో రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్కు జోడీగా శ్రీలీల, మీనాక్షీ చౌదరీలు నటిస్తున్నారు. థమన్ స్వరాలందిస్తు న్నాడు. హారికా అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

మనం సినిమా

manamcinema

అలాంటి అనుభూతి కలిగింది

2002లో 'మౌనం పేసియాదే' అనే తమిళ సినిమాతో హీరోయిన్గా పరిచయమైంది త్రిష. అంటే కథానాయికగా తన ప్రయాణానికి 21ఏండ్లు. హీరోయిన్గా రెండు దశాబ్దాల పైన కెరీర్ అంటే చిన్న విషయం కాదు. ఈ క్రెడిట్ చాలా తక్కువ మంది కథానాయికలకు మాత్రమే ఉంది. పైగా నేటికీ త్రిష స్టార్ హీరోయినే. ఇప్పటికీ విజయాలను అందుకుంటూనే వుండటం విశేషం. మొన్న 'పొన్నియన్ సెల్వం' సిరీస్తో వరుసగా రెండు విజయాలు అందుకోగా, ఇప్పుడు 'లియో'తో మూడో హిట్ కొట్టి, ఈ లేట్ వయసులో కూడా హ్యాట్రిక్ సొంతం చేసుకుంది త్రిష. ఇదిలా వుంటే.. తన రీసెంట్ హిట్ 'లియో' విజయోత్సవంలో భాగంగా హాజరైన త్రిష వేదికపై ఆసక్తికరంగా మాట్లాడింది. 'కొన్నేళ్ల విరామం తర్వాత స్కూల్ ఫ్రెండ్స్ కలిస్తే ఎలాంటి అనుభూతి కలుగుతుందో విజయ్తో సినిమా చేస్తుంటే నాకు అలాంటి అనుభూతి కలిగింది. నా కెరీర్లో ఎక్కువ సినిమాలు తనతోనే చేశాను. విజయ్ సింప్లిసిటీ, పనిపై తనుపెట్టే ఎఫెర్ట్ వేరెవరి దగ్గరా చూడలేం. నా చిరకాల మిత్రుడితో మళ్లీ ఓ సినిమా చేయాలనుంది. ఆ కోరిక ఎప్పుడు తీరుతుందో' అంటూ ఉద్వేగంగా మాట్లాడింది త్రిష. ఆమె మాటలు తమిళ మీడియాలో ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి.

స్వయంభు కోసం నిఖిల్ కఠోర శిక్షణ..!

మన టాలీవుడ్లో ఉన్నటువంటి యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్లో తన సినిమాలతో టాలీవుడ్ ఆడియెన్స్కి ఎప్పటికప్పుడు మంచి థ్రిల్ని అందిస్తూ వస్తున్నా నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా ఒకడు. మరి తాను ఇప్పుడు చేస్తున్న ఓ భారీ పాన్ ఇండియా చిత్రమే స్వయంభు. దర్శకుడు భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పీరియాడిక్ బ్యాక్ డ్రాప్లో తెరకెక్కుతూ ఉండగా నిఖిల్ మొదటిసారి ఓ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. మరి ఈ రోల్ కోసం ఇది వరకే నిఖిల్ చాలా కష్టపడుతున్నట్టుగా పలు వీడియోస్ని కూడా షేర్ చేసాడు. మరి అలా లేటెస్ట్గా అయితే తన కత్తి సాము ఎలా ఉండబోతుందో దానికి ఎలాంటి ట్రైనింగ్ తీసుకుంటున్నాడో మరో వీడియోతో తెలిపాడు. దీనితో నిఖిల్ ఈ సినిమా కోసం ఎంత హార్డ్ వర్క్ చేస్తున్నాడో అర్థం అవుతుంది. మరి ఇవన్నీ కలిపి సినిమాలో అయితే మాంచి క్రేజీ యాక్షన్ సీక్వెన్స్లు ఉండబోతున్నాయి అనేది కూడా కన్ఫామ్ అవుతుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.